# కల్వరి ప్రేమధార

(ఆధ్యాత్మిక ద్వైమాస పత్రిక)





సెప్టెంబరు - అక్టోబరు 2023

విడి ప్రతి వెల రూ:20/-





ఎడిటర్:

డా: యన్. జయపాల్

# GET-TOGETHERS

*Revive Us Again, O God! I Know You Will! Give Us A Fresh Start!*
*Psalms 85:6*



**BENGALURU AUG 15**



**RAJAMUNDRY AUG 16**



**UPPADA SEP 12**



**KAKINADA SEP 13**



**HYDERABAD SEP 17**



**COIMBATORE SEP 19**

ప్రభువు చిత్తమైతే త్వరలో అనేక స్థలములలో మరిన్ని గెట్ టుగెదర్స్ ఏర్పాటు చేయుటకు ప్రార్థించుచున్నాము. మీరును ప్రార్థించండి! పాల్గొనండి!

# కల్వరి ప్రేమధార

ఎడిటర్: యన్.జయపాల్ — సెప్టెంబరు - అక్టోబరు 2023

కల్వరి - 39 { ఈ పత్రిక ఉచితం కాదు, కనీస వార్షిక విరాళము రూ. 200/-. } ధార - 5

## ముఖాముఖి

ప్రభువునందు ప్రియులైన 'కల్వరి ప్రేమధార' పాఠకులకు, శ్రేయోభిలాషులకు క్రీస్తు నామమున శుభమని చెప్పి వ్రాయుట!

దేవుని మహాకృప వలన ఆగస్టు 15న బెంగుళూరు గెట్-టుగెదర్‌లో దేవుని వాక్యము అందించి, అనేకుల కొరకు ప్రార్థించడానికి ప్రభువు సహాయం చేసెను. ఈసారి తెలుగువారే కాక, తమిళ వారు కూడా అనేకమంది హాజరై; టి.వి. కార్యక్రమాల ద్వారా పొందుచున్న మేళ్లను గూర్చి సాక్ష్యమిచ్చిరి.

ఆగస్టు 16వ తారీఖున రాజమండ్రిలో జరిగిన యూత్ మీటింగ్ ఉపవాస ప్రార్థనలో చివరి వర్త మానము అందించుటకు ప్రభువు కృప చూపెను.

సెప్టెంబరు 12న ఉప్పాడలోను, 13న కాకినాడ లోను ఏర్పాటుచేసిన గెట్-టుగెదర్‌లలో గొప్ప ఉజ్జీవము చూచితిమి! ఆశతో ఉన్న అనేకుల కొరకు ప్రార్థించుటకు ప్రభువు సహాయము చేసెను.

అలాగే సెప్టెంబరు 15,16,17 తారీఖులలో హైదరాబాద్‌లో 'ది లార్డ్స్ చర్చి' వారు ఏర్పాటుచేసిన Call for Repentance మీటింగ్స్‌లో చివరి రోజు వర్తమానం అందించుటకు, అనేక భారముల కొరకు అంశము అంశములుగా ప్రార్థించుటకు, గొప్ప విడుదల చూచుటకు ప్రభువు కృప చూపించెను.

అలాగే సెప్టెంబరు 19వ తారీఖున కోయం బత్తూరులో తమిళవారి కొరకు గెట్-టుగెదర్ ఏర్పాటుచేసితిమి! తెలుగువారు కూడా హాజరైరి, దేవుని సన్నిధి అనుభవించితిమి! ఈ పరిచర్యలన్నిటి కొరకు ప్రార్థించండి!

- ఎడిటర్

Vol-XXVI ISS-V

Sep-Oct 2023 R.N.I. No.69868/98

## ఈ సంచికలో....


★ మేము దేవుని జతపనివారము!
★ ఆసక్తి ప్రార్థన
★ ప్రార్థించి, భుజించు... బాబు!
★ యోవేలు గ్రంథము
★ దైవకృప
★ ప్రయోజనకరమైన బోధ ఏది?
★ ప్రిస్కిల్ల
★ పాపమును గూర్చిన గొప్ప పలుకులు
★ బైబిలులో చెప్పబడిన పోలికలు
★ మీ ప్రాణము సారమైనదానియందు...
★ డబ్బు విషయంలో ఆశీర్వాదము...
★ మేడమ్ గయోన్
★ కొలిచి యిచ్చినదే
★ అమ్మోను
★ అర్థాలు తెలుసుకొందాం!
★ బుద్ధిమంతులు
★ కల్వరి ప్రచురణలు
★ ధైర్యము తెచ్చుకొనుడి!
★ టి.వి. పరిచర్యలో పాలిభాగస్థులవ్వండి!
ఇంకా...ఇంకా...ఎన్నెన్నో....


*Our Only Address:*

**JAYAPAUL FOUNDATIONS**
**29, NEW COLONY ROAD,**
**VELACHERY,**
**CHENNAI-600 042.**

Phone : 044-2243 4787
Cell : (0) 98847 07779,
(0) 89 39 39 39 39
E-mail : Enquiry@jayapaul.com
Website : www.jayapaul.org

# నేను నాటితిని, అపొల్లో నీళ్లు పోసెను
# వృద్ధి కలుగజేసినవాడు దేవుడే!

"అపొల్లో ఎవడు? పౌలెవడు? పరిచారకులే గదా. ఒక్కొక్కరికి ప్రభువను గ్రహించిన ప్రకారము వారి ద్వారా మీరు విశ్వసించితిరి. నేను నాటితిని, అపొల్లో నీళ్లు పోసెను, వృద్ధి కలుగజేసినవాడు దేవుడే. కాబట్టి వృద్ధి కలుగజేయు దేవునిలోనే గాని, నాటువానిలో నైనను నీళ్లు పోయువానిలోనైనను ఏమియు లేదు. నాటువాడును నీళ్లు పోయువాడును ఒక్కటే. ప్రతివాడు తాను చేసిన కష్టము కొలది జీతము పుచ్చుకొనును. మేము దేవుని జతపనివారమై యున్నాము" (I కొరింథీ 3:5-9).

ఒక రోజు వడ్రంగివాని పనిముట్లు కాన్ఫరెన్స్ పెట్టుకొన్నాయట! ఆ కూటములో ఒకరు లేచి-'బ్రదర్ సుత్తెగారు ఎక్కువ శబ్దము చేస్తూ టపాటపా అని అందరిని కొడుతూ ఉంటారు. కాబట్టి ఆయన బయటకు వెళ్ళిపోవా'లని ప్రతిపాదించారట! అప్పుడు సుత్తెగారు లేచి-'నేను వెళ్ళిపోవాలంటే బ్రదర్ రంపంగారు కూడా శబ్దం చేస్తూ, లోతుగా కోస్తుంటారు గనుక ఆయన కూడా వెళ్ళిపోవా'లని అన్నాడట! అప్పుడు రంపంగారు లేచి-'నేను వెళ్ళిపోవాలంటే తమ్ముడు చిత్రిక కూడా వెళ్ళిపోవాలి. ఎందుకంటే వాడు ఊరకనే పైపైన మాత్రమే చెక్కను సవరిస్తాడు గాని, చెక్కను లోతుగా కోయ'డని అన్నాడట!

అప్పుడు తమ్ముడు చిత్రిక లేచి, 'ఆలాగైతే బ్రదర్ స్క్రూడ్రైవర్ కూడా నాలాగే మెత్తమెత్తగా త్రిప్పుతాడు. కాబట్టి ఆయన కూడా బయటకు వెళ్ళిపోవా'లని అన్నాడట! అయితే స్క్రూడ్రైవర్ లేచి-'ఈ కొలబద్ద గాడు కూడా వెళ్ళిపోవాలి. వాడు ఊరకనే కొలుస్తూ, వేధిస్తుంటా'డని అన్నాడట! ఇలా మిగిలిన పనిముట్లన్నీ ఒకడి మీద ఒకడు నిందలు మోపుకొంటూ, గందరగోళం చేస్తుండగా; నజరేతు నుండి వచ్చిన ఆ వడ్రంగి ఆ గదిలో ప్రవేశించెను.

అతడు వారందరిని గద్దించి-'మీరందరూ వెళ్ళి మీ స్థలాలలో కూర్చోండి! మీరెవ్వరూ బయటకు వెళ్ళనక్కరలేదు, మీరందరూ నాకు కావాలి! మిమ్ములనందరిని నేను ఉపయోగించుకోగలను' అని చెప్పి అక్కడ ఉన్న ఒక చెక్కతో బలిపీఠము చేయ మొదలు పెట్టెను. పనిచేస్తూ సుత్తెను, రంపమును, చిత్రికను, కొలబద్దను, స్క్రూడ్రైవర్‌ను మిగిలిన పనిముట్లన్నింటిని వాటి వాటి అవసరతను బట్టి ఉపయోగించి, చక్కని బలిపీఠమును తయారుచేసెను.

అప్పుడు ఆ పనిముట్లన్నీ ఒకరి ముఖం ఒకరు చూసుకొని, -'మనమందరము నజరేతు వడ్రంగివాని చేతిలో వాడబడినప్పుడు ఎంత చక్కని బలిపీఠమును చేయ

గలిగితిమో చూడండి! కాబట్టి మనమిక మీదట పోట్లాడుకొనక, మనమందరము దేవుని పనిలో జతపనివారమై యుందాము' అనే తీర్మానానికి వచ్చాయట!

ఈనాడు అనేకులు దేవుని సేవలో ఒకరిని ఒకరు విమర్శించుకొంటూ, నాలాగా ఆయన లోతైన బోధ చేయడం లేదని, ఆయన బోధ పైపైన ఆదరణ వాక్యాలతోనే ఉంటుందని, నా సేవే శ్రేష్ఠమైనదని అంటూ ఒకరిపై ఒకరు దుమ్మెత్తి పోసుకొంటున్నారు. ఈ కథలో పనిముట్లపై మోపబడిన నిందలు కొంతవరకు నిజమైనప్పటికి, వడ్రంగి వాటన్నిటిని ఉపయోగించుకొంటున్నాడు. వడ్రంగి ఆ పనిముట్ల యొక్క ప్రాముఖ్యతను బట్టి కాక, అవసరతను బట్టి ఉపయోగించుకొన్నాడు. అన్ని పనులకు ఒకే పనిముట్టును వాడుకొనలేదు గాని, ఆయా పనులకు ఆయా పనిముట్లను వాడుకొన్నాడు.

అలాగే ప్రభువు తన రాజ్య నిర్మాణమందు కొందరిని అపొస్తలులుగాను, కొందరిని ప్రవక్తలుగాను, కొందరిని బోధకులుగాను, కొందరిని అద్భుతములు చేయువారినిగాను, కొందరిని స్వస్థపరచువారినిగాను, కొందరిని ఉపకారములు చేయువారినిగాను, కొందరిని ప్రభుత్వం చేయువారినిగాను, కొందరిని నానాభాషలు మాటలాడు వారినిగాను నియమించెను (I కొరింథీ 12:28). (I కొరింథీ 12:12-31 వరకు చదివి ధ్యానించండి!)

పరిశుద్ధుడైన పౌలు గొప్ప సేవ చేసినవాడని మనమెరుగుదుము గాని, అతని సేవలో ఎందరో సహాయకులను ప్రభువు లేపెను. వారందరూ అతనితో దేవుని సేవలో జతపనివారుగా ఉన్నారు. నేడు సహాయకులుగా ఉండుటకు అనేకులు ఇష్టపడక, ప్రతివారు ప్రథమ స్థానమును కోరుకొంటూ, పోట్లాడుకొంటూ చిక్కుల్లో చిక్కుకొంటున్నారు.

మొదటి స్థానమే ప్రాముఖ్యమైనదని, రెండవ స్థానము ప్రాముఖ్యమైనది కాదని అనేకులు పొరబడుచున్నారు. కాని దేవుని దృష్టిలో రెండూ సమానమేనని; కొందరిని నాయకులుగాను, మరి కొందరిని సహాయకులుగాను దేవుడు ఎన్నుకొంటున్నాడని మనం గుర్తెరిగి, దేవుడు మనల్ని ఏలాగున ఉంచదలచుకొన్నాడో తెలుసుకొని సంతోషముతో ఆ స్థానమును అంగీకరించిన యెడల అది మనకు ఆశీర్వాదకరం!

దేవుడు నాయకులుగా కొందరిని, సహాయకులుగా అనేకులను ఎన్నుకొనును. ప్రతివాడు ప్రధానత్వాన్ని కోరితే విభజనలకు, పోరాటములకు కారణమగును; దేవుని పని పాడగును. నాయకుడైన మోషేకు, పనివాడైన యెహోషువ ఎంతో అవసర మయ్యెను. తగిన సమయములో దేవుడు యెహోషువను నాయకుడుగా చేసెను.

దైవజనుడైన ఏలీయాకు, పరిచారకుడైన ఎలీషా అవసరమయ్యెను. తగిన సమయములో దేవుడు అతనిని రెండంతల ఆత్మ కలిగిన దైవజనునిగా చేసెను.

దేవుని నామమును భరించుటకు సాధనముగా ఎన్నుకొనబడిన పౌలుకు చాలామంది సహాయకులు అవసరమయ్యెను. పౌలు సేవ ఫలించుటకు వీరందరూ ఎంతో ప్రాముఖ్యులు! ఈ దినములలో దేవునిచే పిలువబడిన దైవజనునికి ఎంతోమంది సహాయకులు దేవుని రాజ్యమును కట్టుటకు అవసరమైయున్నారు. మనమును దేవుని పనిలో మన భాగము ఎరిగి, ప్రభువు సన్నిధిలో జతపనివారిగా ఆయన రాజ్యమును కట్టుదము గాక!

– యస్. జయపాల్


**ప్రార్థించండి!** **సహకరించండి!**

## కల్వరి దర్శనం టి.వి. కార్యక్రమాలు

తెలుగు, హిందీ, తమిళం, మలయాళం, ఒరియా మరియు బెంగాలీ భాషల్లో వివిధ ఛానల్స్ ద్వారా ప్రసారమవుతున్న "కల్వరి దర్శనం" కార్యక్రమములకు మీ ప్రార్థనా సహకారము లందించండి!

**మరిన్ని వివరములకు 89 39 39 39 39 నంబర్‌కు (ఉ॥ 10 గం॥ల నుండి రా॥ 10 గం॥ల వరకు) ఫోన్ చేయగలరు!**

**For TV Ministry JAYAPAUL FOUNDATIONS**

## కల్వరి ప్రేమధారల స్పైరల్ బౌండ్ బుక్స్

2013, 2014, 2015, 2016, 2017, 2018, 2019, 2020, 2021 మరియు 2022 సంవత్సరముల 'కల్వరి ప్రేమధార' పత్రికలు ఏ సంవత్సరానివి ఆ సంవత్సరం స్పైరల్ బౌండ్ బుక్స్‌గా (మొత్తం 10) సిద్ధంగా యున్నవి! ఒక్కొక్క బౌండ్ బుక్ వెల రూ. 150/-.

మీరందరూ చదివి, ఆధ్యాత్మికంగా మేలు పొందాలని, మీ ప్రసంగాల్లో ఉపయోగించాలని; సేవకులకు, బోధకులకు, సండేస్కూల్ టీచర్లకు కోరిన ప్రతి ఒక్కరికి అతి తక్కువ వెలకే అందిస్తున్నాము! ఈ 10 బౌండ్ బుక్స్ మొత్తం వెల రూ. 1,500/-. అయితే తగ్గింపు ధరకు రిజిస్టర్డ్ పోస్ట్ ఖర్చుతో సహా కేవలం రూ. 750/- లకే పొందగలరు! **(ఈ అవకాశం కొద్ది రోజులు మాత్రమే!)**

రుసుమును M.O./ D.D./ Cheque ద్వారా లేక Phone Pe, G-Pay, Online Transaction ద్వారా పంపించవచ్చు! మరియు మీ చిరునామాను తప్పకుండా **89 39 39 39 39** నంబర్‌కు Whatsapp చేయండి!

# ఆసక్తి ప్రార్థన

**"పేతురు చెరసాలలో ఉంచబడెను, సంఘమయితే అతని కొరకు అత్యాసక్తితో దేవునికి ప్రార్థన చేయుచుండెను".** (అపొ.కార్య. 12:5)

అంతకు ముందే హేరోదు అపొస్తలుడైన యాకోబును తల గొట్టించెను (అపొ.కార్య. 12:1,2). ఇప్పుడు పేతురును కూడా చెరసాలలో పెట్టించెను. సంఘమంతయు ఎంతో కలవరముతోను, నిరుత్సాహముతోను నిండుకొని యుండెను. అయినప్పటికిని వారందరు ఆసక్తితో ప్రార్థన చేయుచుండిరి.

కొందరు నిరుత్సాహము కలిగినపుడు ఆసక్తితో ప్రార్థించుటకు బదులు నిద్రించెదరు. 'అయ్యో! యాకోబును చంపివేసినారే, పేతురును చెరసాలలో వేసినారే, మా గతి ఏమిటి?' అని వారు నిరుత్సాహపడి చెల్లాచెదురు అవలేదు గాని, వారందరు ఏకముగా కూడి, ఏక మనస్సుతో అద్భుతములు చేయగల ప్రభువునకు అత్యాసక్తితో ప్రార్థించుచుండిరి.

మనము అనేక విషయములలో ఆసక్తి చూపెదము! కాని, ప్రార్థన కొరకు అటువంటి ఆసక్తి ఉన్నదా? ప్రతి ఉదయమున కుటుంబమును ఆసక్తితో కుటుంబ ప్రార్థనకు చేర్చగలుగుచున్నావా? ఆలయములో జరుగు ప్రార్థనా కూటములకు హాజరై ప్రార్థిస్తున్నావా?

పేతురును ప్రభువు విడిపించు వరకు, మన ప్రార్థనకు జవాబు వచ్చువరకు ప్రార్థింతుమని ఆసక్తితో వారు ప్రార్థించిరి. అటువంటి ప్రార్థనలను దేవుడు విని, దూతను పంపి, పేతురును చెరసాల నుండి విడిపించెను. పేతురు వారి యొద్దకు వచ్చునప్పటికి వారు ఇంకనూ ప్రార్థించుచుండిరి (అపొ.కార్య. 12:7-12). ఆసక్తితో చేసిన ప్రార్థనలకు ఎంత త్వరితమైన జవాబు! ఇనుప సంకెళ్ళతో కట్టబడి, ఇద్దరు సైనికుల మధ్య గదిలో బంధించబడి ఉన్న పేతురును; కావలిని, ఇనుప గేటును దాటించి బయటకు తెచ్చినది వారి ఆసక్తి ప్రార్థనే!

నీవు ఆసక్తితో ఇతరులతో చేరి ఏక మనస్సుతో ప్రార్థించినపుడు అది ఎటువంటి సమస్యయైనను, కష్టమైనను, బంధకములైనను దేవుడు పరిష్కరించుట చూచెదవు! ప్రార్థనయందు ఆసక్తి కలిగియుండుము, ప్రభువు యొద్ద నుండి గొప్ప కార్యములను చూచెదవు (రోమా 12:11).

**- యన్. జయపాల్**

**పిల్లలకు/ పెద్దలకు :**

# ప్రార్థించి, భుజించు... బాబు!

"బాబూ! ప్రార్థన చేసుకొని, దేవుని స్తుతించి భోజనం చేయి నాయనా!" అని ఎన్నిసార్లు చెప్పినా వినకుండా ఆహారం ముందుకు రాగానే ఆతృతగా తినివేయు చున్నాడు జానీ!

"అమ్మా! ఒక ముద్ద ఉంటే వెయ్యండమ్మా!" అన్న కేక వీథిలో నుండి వినబడింది. భోజనం బల్ల వద్ద నుండి లేచి వెళ్ళిన తల్లి ఆ బిచ్చగాడిని వెంట తీసుకొని వచ్చి, జానీ ప్రక్కన కూర్చుండబెట్టి, అతనికి కూడా భోజనం వడ్డించింది! ఆకలితో ఉన్న ఆ బిచ్చగాడు ఆవురావురుమంటూ తినసాగాడు. ముఖం చిట్లించిన జానీ ఆ బిచ్చగాడి వైపు చూసాడు. మాసిన గెడ్డం, చినిగిన బట్టలు, దుమ్ము కొట్టుకొనిన ఒళ్ళు చూస్తుంటే జానీకి చాలా అసహ్యం వేసింది. దానికి తోడు బల్ల మీద ఉన్న పదార్థాలన్నీ గబగబా తిని ఖాళీ చేసిన బిచ్చగాడు చెయ్యి కడుగుకొని మారు మాట్లాడకుండా మూతి తుడుచుకొంటూ వెళ్ళిపోయాడు.

"అమ్మా, ఇలాంటి కృతజ్ఞత లేనివాడిని లోపలికి తీసుకొని వచ్చి భోజనం పెట్టావేం?" అన్నాడు జానీ. "మరి నువ్వేమి చేస్తున్నావ్ బాబూ! ఆహారం లేక అనేకమంది ఆకలితో బాధపడుతున్న ఈ దినములలో కడుపు నిండా ఆహారము యిచ్చిన దేవునికి స్తుతులు చెల్లించి, భోజనం చేయమంటుంటే నీవు వినడం లేదు కదా; నీకు పాఠం నేర్పించాలని నేనే ఆ బిచ్చగాడితో తిని వందనాలు చెప్పకుండా వెళ్ళిపొమ్మని చెప్పాను" అని చెప్పింది ఆ తల్లి. సిగ్గుపడిపోయిన జానీ నాటి నుండి ప్రభువుకు స్తోత్రం చెల్లించకుండా ఏ ఆహారము తీసుకొనేవాడు కాదు. మరి మీరు ప్రభువు ఇచ్చిన దాని కొరకు స్తుతించుచున్నారా? లేక దేవునికి ప్రార్థన చేయక ఆహారము మ్రింగునట్లుగా ఉన్నారా? (కీర్తన 53:4).

ఆయన సెలవు లేక భోజనము చేసి సంతోషించుట ఎవరికి సాధ్యము? (ప్రసంగి 2:25). దేవుడు ఒకనికి అన్నపానములు పుచ్చుకొనుటకును, తన కష్టార్జితమందు సంతోషించుటకును వీలు కలుగజేసిన యెడల అతనికి ఆ స్థితి దేవుని ఆశీర్వాదము వలన కలిగినదనుకొనవలెను (ప్రసంగి 5:19). **– యన్.జయపాల్**


కల్వరి ప్రేమధార పత్రిక వార్షిక విరాళమును Google Pay (G Pay) మరియు Phone Pe ద్వారా కూడా పంపించవచ్చు! దయచేసి కనీస రుసుము రూ. 200/- పంపి, పత్రికాభివృద్ధికి సహకరించండి! మీ వివరాలు కూడా తెలియజేయండి!

**JAYAPAUL N**
**+91 9100 100 888**

G Pay PhonePe

# యోవేలు గ్రంథము

| | | | |
|---|---|---|---|
| *గ్రంథకర్త* | *: యోవేలు* | *అధ్యాయములు* | *: 3* |
| *కాలము* | *: క్రీ.పూ. 835 కావచ్చు!* | *వచనములు* | *: 73* |
| *ముఖ్యాంశము* | *: తిరిగి రండి* | *ముఖ్యవచనములు* | *: 2:11,28,29* |

**గ్రంథవిభజన**

*1వ అధ్యాయము : ప్రభువు దినము, మిడుతలు*
*2వ అధ్యాయము : ప్రభువు దినము – రాకడ గుర్తులు*
*3వ అధ్యాయము : జనాంగములు తీర్పు తీర్చబడుట*

బైబిలులో అనేకమంది యోవేలులు గలరు. అయితే దీని గ్రంథకర్త పెతూయేలు కుమారుడైన యోవేలు. వీరు యెరూషలేమునకు సమీపమున నివసించిన యాజక కుటుంబీకులు! యోవేలు అనగా 'యెహోవా దేవుడు' అని అర్థము! యోవేలుకు ఉజ్జీవపు ప్రవక్తయను నామాంతరము కలదు. ఇశ్రాయేలు గొప్ప ప్రవక్తలు ఏలీయా, ఎలీషాలను యోవేలు చిన్నతనములో యెరిగినవాడు. ఇందలి మూలపదము 'ప్రభువు యొక్క దినము'. 450 సంవత్సరముల తరువాత జరుగబోయే పెంతెకొస్తు దినమును, పరిశుద్ధాత్మ కుమ్మరింపును గురించి మొదటిగా వ్రాసిన ప్రవక్త యోవేలు (యోవేలు 2:28–32; అపొ. కార్య. 2:16–21).

ఇశ్రాయేలు దేశముపైకి తెగులు వచ్చి, పచ్చని ప్రతి ఆకును నాకివేసెను. ఇశ్రాయేలు పాపమునకు తాను విధించిన తీర్పును నిర్వహించుటకు మహా సైన్యముగా క్రిమి కీటకాదులను; పసరు, గొంగళి పురుగులను దేవుడు వాడెను (యోవేలు 2:25). ఆ తెగులు తాకిడిని వృద్ధులును, పిల్లలును అనుభవించిరి. తెగులు వల్ల ద్రాక్షతోటలు హరించుకొనిపోగా త్రాగుబోతులు బాధనొందిరి (1:5). యాజకులకు అర్పణకై పశువులు లేవు (1:9). పొలములోని పశువులు మేత లేక శోకించినవి. ఈ మహా విపత్తుకు కారణమేమో పరిశీలించుకొనుడని యోవేలు ప్రజలను మేల్కొలిపెను. కొన్ని గంటలలోనే పచ్చగా ఉన్న ప్రతీది తినివేయబడి, పాడైపోవును అని యోవేలు వర్ణించిన తెగులు, రానున్న ప్రభువు యొక్క దినపు తీర్పులకు సూచన ప్రాయముగా నున్నది.

మీ పాపములు క్షమించుటకు మీ దేవుడైన యెహోవా కరుణా వాత్సల్యములు గలవాడు గనుక మీ వస్త్రములను కాక, మీ హృదయములను చింపుకొనుడని హెచ్చరించెను. చిరగిన హృదయము చిరిగిన తెరను, చిరిగిన ఆకాశమును చూపుచున్నది.

ఈ గ్రంథములో నేను తండ్రి యొద్దకు వెళ్ళి ఆదరణ కర్తను పంపిస్తానని చెప్పిన ప్రభువు వాగ్దానము, రానైయున్న ప్రభువు దినపు తీర్పు ముందుగానే వ్రాయబడెను. క్రీస్తు జాతులన్నిటిని తీర్పు తీర్చువాడని 3:12లో యోవేలు ప్రవచనము చూస్తున్నాము (ప్రకటన 20:11-15; II కొరింథీ 5:10). **- యన్.జయపాల్**

# దైవ కృప

ఇంగ్లాండ్‌లోని ఒక చర్చిలో అతిథి ప్రసంగీకుడుగా వాక్యం చెప్పడానికి వచ్చిన బోధకుడు ప్రసంగ వేదికపై నుండి ఇలా చెప్పాడు - నా సహోదరులారా! ఈనాటి మన ఆరాధనకు ముందు నేనొక చిన్న సంఘటనను మీకు చెప్పాలని ఆశిస్తున్నాను!

చాలా సంవత్సరాల క్రితం నేను ఈ సంఘానికి వచ్చాను. అది సాయంకాలపు ఆరాధన. సంఘస్థుల మధ్య ముగ్గురు యువకులు కూర్చున్నారు. వారు బోధకుడిని వెక్కిరించాలని, వీలు చూసుకొని రాళ్ళు రువ్వి పారిపోవాలని తమ జేబులలో రాళ్ళతో సహా సిద్ధపడి వచ్చారు. ప్రసంగం జరుగుతూ ఉంది. కాసేపటికి వారిలో మొదటివాడు -'ఇక చాలు, రాళ్ళు వేయటం మొదలు పెడదాం' అన్నాడు. రెండోవాడు -'అప్పుడే వద్దు, ఇప్పుడు చెబుతున్న విషయం ఎలా పూర్తి చేస్తాడో చూద్దాం!' అన్నాడు.

ప్రసంగం సాగుతూ ఉంది. మరల మొదటివాడు -'ఇప్పటి వరకూ విన్నది చాలు, ఇక రాళ్ళు విసురుదాం' అన్నాడు. ఇంతలో మూడో కుర్రాడు జోక్యం చేసుకొని - 'ఉండండిరా, ఈ ప్రసంగీకుడు నేననుకొన్నంత బుద్ధిహీనుడు కాదు. ఇంకాసేపు విందాము' అన్నాడు. ఎలాగైతేనే, బోధకుడు తన ప్రసంగాన్ని నిరంతరాయంగా కొనసాగించి ముగించాడు.

'సహోదరులారా! ఆ ముగ్గురు కొంటె కుర్రాళ్ళలో మొదటివాడు కొద్ది మాసాల క్రితం ఉరితీయబడ్డాడు. రెండవవాడు హత్యానేరంపై ఉరిశిక్షకై తీర్పు తీర్చబడి ఈ ఊరిలోనే జైలులో ఉన్నాడు. 'ఈ విషయాలు చెబుతున్నప్పుడు ప్రసంగీకుని కళ్ళ వెంట ఆపలేనంత వడిగా కన్నీళ్ళు కారుతున్నాయి. 'ఇక మూడవవాడు దేవుని మహాకృప వలన ఇప్పుడు ప్రసంగించడానికి నిలబడిన నేనే' అన్నాడు.

"పూర్వము దూషకుడను హింసకుడను హానికరుడనైన నన్ను, తన పరిచర్యకు నియమించి నమ్మకమైనవానిగా ఎంచినందుకు, నన్ను బలపరచిన మన ప్రభువైన క్రీస్తు యేసుకు కృతజ్ఞుడనై యున్నాను. తెలియక అవిశ్వాసము వలన చేసితిని గనుక కనికరింపబడితిని" (I తిమోతి 1:12-13). **- యన్. జయపాల్**

# ప్రయోజనకరమైన బోధ ఏది?

"దైవజనుడు సన్నద్ధుడై ప్రతి సత్కార్యమునకు పూర్ణముగా సిద్ధపడియుండునట్లు దైవావేశము వలన కలిగిన ప్రతి లేఖనము, ఉపదేశించుటకును, ఖండించుటకును, తప్పు దిద్దుటకును, నీతియందు శిక్షచేయుటకును ప్రయోజనకరమై యున్నది".
(II తిమోతి 3:16-17)

దైవావేశము వలన కలిగిన దేవుని వాక్యము ఆదరించుటకు, బలపరచుటకు, కృంగినవారిని లేవనెత్తుటకు, విడిపించుటకు, స్వస్థపరచుటకు, క్షమించుటకు ప్రయోజనకరముగా ఉన్నది అన్న విషయమును దేవుని వాక్యమైన పరిశుద్ధ గ్రంథమును పఠించి, ధ్యానించువారందరు గుర్తించుదురు.

క్రీస్తునందు ఆదరణ ఉందని; ఆయన నామములో స్వస్థత ఉందని; ఆయన ప్రేమించి, క్షమించే దేవుడని ఎరుగనివారు ఇంకను ఎందరో ఉన్నారు. వారికి ఈ ప్రేమ సువార్తను ప్రకటించుట ఎంతో అవసరము! అయితే ఇప్పటికే క్రీస్తు ప్రేమను రుచిచూచి, ఆయనిచ్చు స్వస్థతను అనుభవించి, పాపక్షమాపణను పొంది రక్షించబడిన వారు కూడా ఎందరో ఉన్నారు. అట్టివారికి అవసరమైనది గద్దింపులు, హెచ్చరికలు, దిద్దుబాటులు! రక్షించబడిన మనము మరల దాస్యమను కాడి క్రిందకు వెళ్ళకుండు నట్లు; ఆధ్యాత్మిక పరిపక్వతను పొందునట్లు; ఆత్మఫలము ఫలించి, క్రీస్తు సారూప్యము లోనికి ఎదుగునట్లు మనకు అవసరమైనది బలమైన ఆహారము అని గుర్తించాలి!

అందుకే "ఉపదేశించుచు ఖండించుము గద్దించుము బుద్ధి చెప్పుము" (II తిమోతి 4:2) అనియు; "సత్యవాక్యమును సరిగా ఉపదేశించువానిగాను నిన్ను నీవే దేవునికి కనుపరచుకొనుటకు జాగ్రత్తపడుము" (II తిమోతి 2:15) అనియు; "నిన్ను గూర్చియు నీ బోధను గూర్చియు జాగ్రత్త కలిగియుండుము" (I తిమోతి 4:16) అనియు పౌలు తిమోతిని హెచ్చరించాడు.

గనుక ఈ అంత్యదినములలో మనము దేవుని వాక్యములోని ఉపదేశములను అనగా దేవుని చిత్తమును, ఆయన ఉద్దేశ్యములను తెలియజేయు సందేశములతో మనుష్యులకు అవసరమైన సలహాలను, హెచ్చరికలను యివ్వవలసియున్నది. అంతేగాక విశ్వాసి తప్పు చేసినప్పుడు వాక్యము ద్వారా ఖండించుట, హెచ్చరించుట ఎంతో అవసరము! మరియు తప్పు మార్గమునకు మరలినవారు తమ తప్పు దిద్దుకొనునట్లు సత్యమార్గమును బోధించుట, నీతియందు శిక్షించుట ఎంతో అవసరము!

అయితే ఈనాడు ఎందరు ఇట్టి బోధను చేయుచున్నారు? ఎట్టి మనస్సుతో విశ్వాసులు దీనిని అంగీకరిస్తున్నారు? అన్నది మనం గమనించవలెను. క్షమించబడి, స్వస్థపరచబడిన మనం ఇకను పాపము చేయకూడదని; రక్షించబడిన మనం క్రీస్తు సారూప్యములోనికి ఎదుగవలెనన్న బోధ ఈ అంత్యదినములలో ఎంతో అవసరము! అట్టి బోధను బోధించు కృపను దేవుడు మనకు ఇచ్చును గాక! **- యన్. జయపాల్**

# సువార్త కొరకు ప్రాణాలు ఇచ్చుటకు తెగించిన ప్రిస్కిల్ల

"అటు తరువాత పౌలు ఏథెన్సు నుండి బయలుదేరి కొరింథునకు వచ్చి, పొంతు వంశీయుడైన అకుల అను ఒక యూదుని, అతని భార్యయైన ప్రిస్కిల్లను కనుగొని వారి యొద్దకు వెళ్లెను. యూదులందరు రోమా విడిచి వెళ్లిపోవలెనని క్లౌదియ చక్రవర్తి ఆజ్ఞాపించినందున, వారు ఇటలీ నుండి క్రొత్తగా వచ్చినవారు. వారు వృత్తికి డేరాలు కుట్టువారు. పౌలు అదే వృత్తిగలవాడు గనుక వారితో కాపుర ముండెను; వారు కలిసి పని చేయుచుండిరి". (అపో.కార్య. 18:1-3)

ప్రిస్కిల్ల అనగా 'ముసలమ్మ' లేక 'ప్రాచీనము' అని అర్థము! ఈ ప్రిస్కిల్ల ఇటలీకి చెందిన రోమా వాసిగా, రోమా పౌరసత్వమున్న స్త్రీగా కనబడుచున్నది. ఈమె భర్త అకుల పొంతు వంశీయుడైన యూదుడు. యూదులందరు రోమా విడిచి వెళ్ళిపోవలెనని క్లౌదియ చక్రవర్తి ఆజ్ఞాపించినందున ఈ అకుల, ప్రిస్కిల్లాలు ఇటలీ నుండి కొరింథుకి క్రొత్తగా వచ్చినవారు.

ప్రిస్కిల్ల ధైర్యశాలిగాను, ధనవంతురాలుగాను, వాణిజ్యవేత్తగాను, జంకుబొంకు లేని స్త్రీగాను కనబడుచున్నది. అయినను తన భర్తతో అన్ని విషయాలలో ఏకీభవించు నది గాను, భర్తతో కలిసి ముందుకు సాగునదిగాను; భర్తను, ఆయన వ్యక్తిత్వాన్ని గౌరవించునదిగాను ఉన్నది. అంతేకాక, యూదులందరు రోమా విడిచిపెట్టవలెననే ఆజ్ఞ వచ్చినప్పుడు, తాను రోమా పౌరసత్వము గలదానని అతిశయించి, ఆగిపోక యూదుడైన తన భర్తను వెంబడించెను.

ఈ అకుల, ప్రిస్కిల్లాలు; వారి పేర్లు కూడా విడదీయలేనంత దగ్గర సంబంధ బాంధవ్యాన్ని, ఏకత్వాన్ని కలిగినట్లుగా కనబడుతున్నారు. 'పురుషుడు తన తల్లిదండ్రు లను విడిచి, తన భార్యను హత్తుకొనును; వారు ఏకశరీరులై యుందురు' అన్న రీతిగా ఈ కుటుంబము ఉన్నది. వీరి వృత్తి - డేరాలు కుట్టుట! పౌలు తన ప్రయాణములో కొరింథుకు వచ్చినప్పుడు వీరిని కనుగొనెను. పౌలు కూడా డేరాలు కుట్టు వృత్తి ఎరిగినవాడు గనుక వారితో ఉండి, వారితో కలిసి పనిచేయుచుండెను.

ఒక మంచి విశ్వాసి లేక ఒక మంచి దైవజనుడు ఊరక కూర్చొనే వ్యక్తిగా ఉండడు గాని, కష్టపడి పనిచేయును. ఎవరో ఇచ్చేదాని కొరకు ఎదురుచూడడు గాని; తనకు తెలిసిన పనిని చేసి, తన జీవనోపాధి సంపాదించుకొనును. "మీలో కొందరు ఏ పనియు చేయక పరులజోలికి పోవుచు, అక్రమముగా నడుచుకొను చున్నారని వినుచున్నాము. అట్టివారు నెమ్మదిగా పనిచేయుచు, సొంతముగా సంపాదించుకొనిన ఆహారము భుజింపవలెనని మన ప్రభువైన యేసుక్రీస్తు పేరట

వారిని ఆజ్ఞాపూర్వకముగా హెచ్చరించుచున్నాము" (II థెస్స 3:11,12) అని పౌలు అంటున్నాడు. అదే సమయంలో పని నిమిత్తమై సువార్త పనిని ప్రక్కన పెట్టడు గాని, ఇతరులకు భారముగా ఉండకుండు నిమిత్తము తన స్వహస్తములతో పనిచేస్తూ, సువార్త ప్రకటించును (I థెస్స 2:9).

పౌలు కొరింథులో సమాజ మందిరములో తర్కించుచు; యూదులను, గ్రీసు దేశస్థులను ఒప్పించుచు వచ్చెను. అకుల, ప్రిస్కిల్లాలు పౌలుకు ఆశ్రయమిచ్చి, సువార్త వ్యాపకములో అన్నిరీతులుగా సహకరించిరి. కొరింథులో అనేకులు సువార్త విని, విశ్వాసముంచి, బాప్తిస్మము పొందిరి.

అకుల, ప్రిస్కిల్లాల మనస్సు పౌలుతో ఏకీభవించినందున వారు పౌలుతో పాటు ఎఫెసునకు వచ్చిరి. ప్రిస్కిల్ల, అకులలు ఎఫెసులో ఆత్మల జాలరులుగా మారిరి. వారు అపొల్లో అను యూదుని చేర్చుకొని, దేవుని మార్గమును మరి పూర్తిగా అతనికి విశదపరచిరి. తద్వారా అతను యేసే క్రీస్తని లేఖనముల ద్వారా బోధించు ఒక గొప్ప వ్యక్తి అయ్యెను (అపొ.కార్య. 18:24–28).

అకుల, ప్రిస్కిల్లాల ఇంటిలో సంఘము ఏర్పడెను. "ఆసియలోని సంఘముల వారు మీకు వందనములు చెప్పుచున్నారు. అకుల ప్రిస్కిల్ల అనువారును, వారి యింటనున్న సంఘమును, ప్రభువునందు మీకు అనేక వందనములు చెప్పు చున్నారు" (I కొరింథీ 16:19). మరియు రోమాలో కూడా వారి ఇంట సంఘముగా కూడుకొనిరి. "క్రీస్తు యేసునందు నా జతపనివారైన ప్రిస్కిల్లకును అకులకును నా వందనములు చెప్పుడి. వారు నా ప్రాణము కొరకు తమ ప్రాణములను ఇచ్చుటకైనను తెగించిరి. మరియు, వారి యింట ఉన్న సంఘమునకును వందనములు చెప్పుడి; నేను మాత్రము కాదు అన్యజనులలోని సంఘముల వారందరు వీరికి కృతజ్ఞులై యున్నారు" (రోమా 16:3,4).

ఈ వచనాలలో మనము గమనిస్తే అనేక చోట్ల ప్రిస్కిల్లకును, అకులకును అని వ్రాయబడి యున్నది. ప్రిస్కిల్ల అన్ని విషయాల్లో ముందుండి నడిపించునది గాను, గొప్ప తలాంతులు కలిగిన వ్యక్తిగాను; తన సామర్థ్యమును, నైపుణ్యతను సువార్త సేవకు ఉపయోగించే యోగ్యురాలైన స్త్రీగాను కనబడుతున్నది.

అనేకమంది స్త్రీలు బాధ్యతలను గుర్తించనివారిగాను; 'నా కెందుకొచ్చిందిలే, నా తండ్రి ఉన్నాడు గదా, నా అన్న ఉన్నాడు గదా, నా భర్త ఉన్నాడు గదా, నా బిడ్డ లున్నారు గదా' అని గడిపేస్తారు. మరికొందరు స్త్రీలు నా కంటె శ్రేష్ఠులెవరు? నా తండ్రి కంటె నేనే జ్ఞానము గలదానిని! నా భర్తకేం తెలుసు? నా కడుపున పుట్టిన బిడ్డలకేం తెలుసు? నాకెవరి సహాయం అక్కర్లేదు, నా సంగతి నేనే చూసుకోగలను,

నేనే అందరికి సహాయము చేయగలను అని విఱ్ఱవీగుతారు. ఒక స్త్రీ ఈ రెండు స్థితులలో ఉండటము ఆమెకు, ఆమె ఇంటివారికి అపాయమే!

నా తల్లిదండ్రుల ఆధ్వర్యంలో ఉన్న నా విధులను నేను చేస్తాను; నాకు యజమానిగా, శిరస్సుగా ఇచ్చిన భర్తతో ఏకీభవించి; నాకున్న అవకాశాలను సద్వినియోగపరచుకొని, నా కుటుంబ క్షేమాభివృద్ధికై ప్రయాసపడుతూ, దేవుని నామ మహిమార్థమై ఆయనకు సాక్షిగా నా కుటుంబాన్ని కట్టుకుంటాను అన్నది యుక్తమైన ఆలోచన! అట్టి ఆలోచన కలిగిన ప్రిస్కిల్ల దైవజనుడైన పౌలు ఆధ్వర్యంలో, తన భర్త అకులతో ఏకీభవిస్తూ; దేవుని రాజ్యాభివృద్ధికి ప్రయాసపడుతూ; తన ఇంటిని ఒక దేవాలయముగా, అనేకులు కూడి ప్రభువును ఆరాధించే సంఘముగా మలచుకొన్నది. అందుకే పౌలు 'క్రీస్తునందు నా జతపనివారైన అకులకును, ప్రిస్కిల్లకును నా వందనములు చెప్పుడి' అని అంటున్నాడు.

ఈనాడనేకులు దైవ సేవకులకు ఆతిథ్యమిస్తే ఆశీర్వాదమని నమ్ముచున్నారు. గనుక సేవకులకు ఆతిథ్యమిచ్చుటతో సరిపెట్టుకొనుచున్నారు. అయితే ఆ కాలములో క్రీస్తు విరోధులు ఎక్కువగా ఉండిరి. సువార్త ప్రకటనలో ఎన్నో ఆటంకములు, శ్రమలు ఉండెను. కొన్నిసార్లు నిందలు, దెబ్బలే కాక; ప్రాణాపాయ పరిస్థితులు ఎదుర్కొనవలసి వచ్చెను. అయితే ప్రిస్కిల్ల, అకులలు అట్టి స్థితిలో కూడా పౌలును ఎడబాయక యుండిరి. గనుకనే పౌలు 'వారు నా ప్రాణము కొరకు తమ ప్రాణములను ఇచ్చుటకైనను తెగించిరి' అనెను.

1965లో మన దేశంలో ఒరిస్సా రాష్ట్రానికి ఆస్ట్రేలియా నుండి మిషనెరీగా వచ్చిన 'గ్రాహం స్టూవర్ట్ స్టెయిన్స్' గారు కుష్ఠురోగుల మధ్య గొప్ప పరిచర్య చేయుచుండెను. నర్స్‌గా తర్ఫీదు పొందిన అతని భార్య 'గ్లాడిస్' కూడా అన్నివిధాలా తన భర్తతో ఏకీభవించి, ఆ కుష్ఠురోగుల మధ్య పరిచర్య చేయుచుండెను. వారి పిల్లలు – ఎస్తేరు, ఫిలిప్పు, తిమోతిలు కూడా వారితో కలిసి క్రీస్తు ప్రేమను ఆ కుష్ఠురోగులకు పంచుచుండిరి.

అయితే ఒకరాత్రి (22–1–1999) స్టెయిన్స్ గారు, వారి ఇద్దరు కుమారులు జీపులో నిద్రబోతుండగా; ఒక గుంపువారు ఆ జీపును తగులబెట్టగా తన భర్త, బిడ్డలు క్రీస్తు కొరకు బూడిదైపోవుట కన్నులారా చూచిన గ్లాడిస్ కలవరపడి పారిపోలేదు, కక్ష తీర్చుకొనుటకు ప్రయత్నించలేదు గాని; తన భర్తను, బిడ్డలను కాల్చిన వారిని క్షమించి; ఈనాటి వరకు తన భర్త విడిచి వెళ్ళిన కుష్ఠురోగుల మధ్య పరిచర్యను కొనసాగిస్తున్నది.

'నిన్ను, నీ కుమార్తెను కూడా చంపేస్తారు; నీ దేశానికి వెళ్ళిపోమని' ఎంతమంది చెప్పినా; 'నా జీవిత పరిమాణము దేవుని చేతిలో ఉన్నది, నా జీవితాంతం వరకు

ఇక్కడే సేవ చేసెదను; నేను చనిపోయినప్పుడు నా భర్తను, బిడ్డలను పరలోకములో కలుసుకొందును' అన్న గ్లాడిస్ స్టెయిన్స్ వంటివారు నేటికీ ఉన్నారు.

పౌలుతో అన్నిరీతులుగా ఏకీభవించి, పరిచర్యలో ముందుకు సాగిన ప్రిస్కిల్ల, అకులలు రోమాలో (రోమా 16:3,4); కొరింథులో (I కొరింథీ 16:19); ఎఫెసులో (అపొ.కార్య. 18:1-3) సంఘములు స్థాపించుటకు కారణమైరి.

అణకువ గల భార్యగా, త్యాగశీలియైన విశ్వాసిగా, సామర్థ్యము గల పరిచారకు రాలిగా, పౌలు వంటి దైవజనునితో జతపనిరాలుగా, ఆత్మల జాలరిగా ఇంటిని ఆలయముగా మార్చుకొన్న స్త్రీగా ఉన్న ప్రిస్కిల్ల వంటి స్త్రీలు తప్పక కొనియాడ బడుదురు. **- యస్. జయపాల్**

# పాపమును గూర్చిన గొప్ప పలుకులు

- పాపపు ప్రపంచముతో మనముండక తప్పదు గాని, పాపము మనలో ఉండ కూడదు! **- జెర్మియా**
- ఇతరుల పాపాలెప్పుడూ మన కళ్ళ ముందు కనబడుతుంటాయి. గాని, మన పాపాలు మన వెనుకనే ఉంటాయి! **- సెనేకా**
- పాపము యొక్క జీతము ఎల్లప్పుడూ చెల్లించబడును. ఆలస్యమైనచో హెచ్చు వడ్డీతో చెల్లించబడును! **- ప్లేటో**
- సాతాను మత్తులో ఉన్నవాడు, నాలో పాపము లేదనును! **- జయపాల్**
- లోకములో పాపము పెచ్చుపెరిగిపోయినప్పుడు దేవుడు ఒకసారి జల ప్రళయ ముతో కడిగివేసాడు. నేటి పాపమనే చెత్తను అగ్నితో కాల్చివేయబోతున్నాడు. జాగ్రత్త! **- ఒకాయన**
- మొదటి చూపు అనివార్యం, అప్రయత్నం గాని; రెండవ చూపు పాపం! **- జయపాల్**
- మరణములో మితము సాధ్యము కానట్టే, పాపమందును మితము సాధ్యము కాదు!
- పాపముతో పోరాడుతన్న వ్యక్తి, తన భుజముపై ఒక చిన్న చెక్కముక్కను కూడా మోయలేనంత ముమ్మరంగా ఉంటాడు!
- పాపము మనలను చంపకుండా మొదట మోసం చేస్తుంది, తరువాత మలినం చేస్తుంది, చివరకు నాశనం చేస్తుంది!
- పాపము చేయడము లేదని గొప్పలు చెప్పుకోవడమే పాపము!
- పాపికి రెండు అవకాశాలు ఉన్నాయి. ఒకటి క్షమించబడటం, మరియొకటి శిక్షింపబడటం. నీకేది కావాలో కోరుకో!

# కొలిచి యిచ్చినదే...!

"మేమైతే మేరకు మించి అతిశయపడము గాని మీరున్న స్థలము వరకును రావలెనని దేవుడు మాకు కొలిచి యిచ్చిన మేరకు లోబడియుండి అతిశయించు చున్నాము". (II కొరింథీ 10:13)

ఈ అంత్య దినములలో సువార్త ముమ్మరముగా ప్రకటించబడవలసిన అవసరత ఎంతైనా ఉంది! అయితే సువార్త ప్రకటనలో కొన్ని నియమాలు, నిబంధనలు, హద్దులు పాటించవలసి ఉందన్న సంగతి ఈనాడు అనేకులు మరచుచున్నారు. నాదే గొప్ప సేవయని, నేనే అంతా చేయగలనని, నన్ను మాత్రమే ప్రభువు వాడుకొంటున్నాడని అనుకొనటము  అజ్ఞానము!

మనము ఎంత సేవ చేసామన్నది ముఖ్యము కాదు గాని, ఆయన చిత్తాన్ని మనము ఎంత నెరవేర్చామన్నదే ముఖ్యం! నీ సేవలో నీవెన్ని ఆర్భాటాలు చేసావన్నది ముఖ్యము కాదు గాని, ఎన్ని ఆత్మలు సంపాదించావన్నదే ముఖ్యం! ఈనాడు క్రైస్తవ పరిచర్య దున్నిన చోటనే దున్నినట్లు, విత్తిన చోటనే విత్తినట్లు ఉన్నది!

"నేను నాటితిని, అపొల్లో నీళ్లు పోసెను, వృద్ధి కలుగజేసినవాడు దేవుడే" (I కొరింథీ 3:6) అన్న పౌలు మాటలు మరచి; రక్షించబడిన ఒక ఆత్మను చూపించి, ఈ ఆత్మను నేనే రక్షణలోనికి నడిపించానని నలుగురు పోటీపడటం విడ్డూరంగా లేదా? మా సంఘానికే రావాలి, మాకే కానుకలివ్వాలి అనటం సమంజసంగా ఉందా?

మనము చేయు పరిచర్య, దేవుడు మనకు కొలిచి యిచ్చినదని గుర్తించాలి! నీకు దేవుడు కొలిచి యిచ్చిన పరిచర్యను నీవు పరిపూర్ణంగా చేస్తే చాలు! ఇంకా నీవు విశ్వాసాభివృద్ధి పొందితే, ప్రభువు అనుగ్రహించిన మేరల లోపలనే సువార్తను మరి విశేషముగా వ్యాపింపజేయవచ్చును. అంటే వీధి వీధికి, ఇంటింటికి, ప్రతి వ్యక్తికి సువార్తను అందునట్లు చేయవచ్చును. అంతేగాని, నీ పొలిమేరలు దాటి, ఇతరుల ప్రయాసముల ఫలములలో భాగస్వాముల మనుకొని అతిశయపడటం సరికాదు! మనము ఇతరులతో పోల్చుకొనటమో, మనలను మనమే మెచ్చుకొనటమో వాక్యానుసారమైనది కాదు (II కొరింథీ 10:12)! చేయవలసిందంతా చేసిన తరువాత చేతులు కట్టుకొని, 'నిష్ప్రయోజకులమైన దాసులము, చేయవలసినదే చేసితిమని' (లూకా 17:10) చెప్పవలసిన వారమైన మనము అతిశయించుటకు ఏముంది?

కాబట్టి ఈ అంత్య దినాలలో గాలిని కొట్టినట్లుగా ఏదో ఒక గొప్ప పరిచర్య చేసితిమని అతిశయించక; దేవుని చిత్తములో, దేవుడు మనకు కొలిచి యిచ్చిన పనిని మన పరిధిలో నమ్మకముగా చేసి ముగించి; 'భళా, నమ్మకమైన మంచి దాసుడా' అన్న ప్రభువు మెప్పును పొందుదాం! ప్రభువు మెచ్చుకొనువాడే యోగ్యుడు గాని, తన్ను తానే మెచ్చుకొనువాడు యోగ్యుడు కాదు (II కొరింథీ 10:18) అన్న విషయాన్ని గ్రహిద్దాం!

**– యన్. జయపాల్**

**(దయచేసి II కొరింథీ 10:12-18 వరకు చదివి, ధ్యానించండి!)**

# మీ ప్రాణము సారమైనదానియందు సుఖింపనియ్యుడి!

**"ఆహారము కానిదాని కొరకు మీరేల రూకలిచ్చెదరు? సంతుష్టి కలుగజేయని దాని కొరకు మీ కష్టార్జితమును ఎందుకు వ్యయపరచెదరు? నా మాట జాగ్రత్తగా ఆలకించి మంచి పదార్థము భుజించుడి. మీ ప్రాణము సారమైన దానియందు సుఖింపనియ్యుడి".** (యెషయా 55:2)

మానవుడు నెలంతా కష్టపడి తెచ్చిన కష్టార్జితమును కుటుంబ అవసరములకు వినియోగిస్తాడు, వ్యయపరుస్తాడు, పొదుపు చేసుకొంటాడు, ఆస్తి సంపాదించు కొంటాడు. అయినను ఏమి చేసినా సంతుష్టి కలుగుట లేదు. అయితే దేవుని వాక్యము – నా మాట జాగ్రత్తగా ఆలకించి మంచి పదార్థము భుజించుడి అని చెప్పుచున్నది.

మానవుడు దేవుని మాట విని, ఆయనిచ్చు ఆశీర్వాదాలు అనుభవించాలని; ఆయన చేసినవాటిలో ఆనందించాలని దేవుడు ఏర్పాటు చేసాడు. అయితే ఆనాడు ఆదాము దేవుని మాటను మీరి, తినవద్దన్న పండు తినినప్పటి నుండి మానవ జీవితంలో ప్రయాసలు, కష్టములు, బాధలు, సమస్యలు చివరికి మరణము సహితము వచ్చినవి.

అయితే ఆయన మాట జాగ్రత్తగా వెదికితే ఐశ్వర్య ఘనతలును, స్థిరమైన కలిమియు, నీతియు పొందుకోగలవు! ఆయనను కనుగొంటే జీవమును, కటాక్షమును పొందగలవు! మరియు ఆయన నీ ముందున్న మెట్టగానున్న స్థలములను సరాళము చేయును; అంధకార స్థలములలో ఉంచబడిన నిధులను, రహస్య స్థలములలోని మరుగైన ధనమును నీకిచ్చును.

నీవు నీ దేవుడైన యెహోవా మాట శ్రద్ధగా విని, నేడు నేను నీకు ఆజ్ఞాపించు చున్న ఆయన ఆజ్ఞలన్నిటిని అనుసరించి నడుచుకొనిన యెడల నీ దేవుడైన యెహోవా భూమి మీదనున్న సమస్త జనముల కంటె నిన్ను హెచ్చించును. నీవు నీ దేవుడైన యెహోవా మాట వినిన యెడల ఈ దీవెనలన్నియు నీ మీదికి వచ్చి ప్రాప్తించును (ద్వితీయో 28:1-4).

నీవు పట్టణములో దీవించబడుదువు. నీ గర్భఫలము, భూఫలము, పశువుల మందలు, దుక్కిటెద్దులు, నీ గొఱ్ఱె మేకల మందలు దీవించబడును. నీవు లోపలికి వచ్చునప్పుడు, బయటికి వెళ్ళునప్పుడు దీవించబడుదువు. నీ మీద పడు శత్రువులను యెహోవా నీ యెదుట హతమగునట్లు చేయును. వారొక త్రోవను నీ మీదికి బయలుదేరి వచ్చి యేడు త్రోవల నీ యెదుట నుండి పారిపోవుదురు. నీవు అనేక జనములకు అప్పు ఇచ్చెదవు కాని అప్పు చేయవు. మీ కాజ్ఞాపించు మాటలన్నిటిలో దేని విషయములోను కుడికి గాని, యెడమకు గాని తొలగి అన్యుల దేవతలను

అనుసరింపక, పూజించక ఉంటే నిన్ను తలగా నియమించును. నీవు పైవాడవుగానే ఉందువు గాని క్రిందివాడవుగా ఉండవు.

యేసుక్రీస్తు నీ ప్రాణమును సారమైనదిగా చేయగలడు. నిజమైన ద్రాక్షావల్లి క్రీస్తే గనుక నీవు ఆయన యందు నిలిచి, బహుగా ఫలించగలవు. ప్రభువుకు వేరుగా ఉండి ఏమియు చేయలేము. నా యందు మీరు, మీ యందు నా మాటలు నిలిచి యుండిన యెడల మీకేది యిష్టమో అడుగుడి. అది మీకు అనుగ్రహింపబడును (యోహాను 15:7,8).

సంతుష్టి సహితమైన భక్తి గొప్ప లాభసాధనమై యున్నది (I తిమోతి 6:6). హల్లెలూయ!

– శ్రీమతి సులోచన పాల్

# దబ్బు విషయంలో ఆశీర్వాదము పొందుట ఎట్లు?

దేవునికి దశమ భాగము ఇవ్వకపోవటం, నాకొచ్చే చిన్న ఆదాయంలో దశమ భాగము తీస్తే నాకెలా సరిపోతుంది? అనటం అవిశ్వాసం! "నీ రాబడి అంతటిలో ప్రథమ ఫలమును, నీ ఆస్తిలో భాగమును ఇచ్చి యెహోవాను ఘనపరచుము. అప్పుడు నీ కొట్లలో ధాన్యము సమృద్ధిగా నుండును. నీ గానుగలలో నుండి క్రొత్త ద్రాక్షారసము పైకి పొరలి పారును" (సామెతలు 3:9,10) అని వాక్యము సెలవిస్తున్నది.

"నా మందిరములో ఆహారముండునట్లు పదియవ భాగమంతయు మీరు నా మందిరపు నిధిలోనికి తీసికొని రండి. దీని చేసి మీరు నన్ను శోధించిన యెడల నేను ఆకాశపు వాకిండ్లను విప్పి పట్టజాలనంత విస్తారముగా దీవెనలు కుమ్మరించెద నని సైన్యముల కధిపతియగు యెహోవా సెలవిచ్చుచున్నాడు" (మలాకీ 3:10).

దశమ భాగము ఇవ్వనివారు దేవుని యొద్దనే దొంగిలువారు; వారు శాపగ్రస్థులని వాక్యము చెప్పుచున్నది (మలాకీ 3:8,9). అందుకే దశమ భాగము ఇవ్వనివారి గృహములలో దీవెనలుండవు. వారు శాపగ్రస్థులు! అంచుచేతనే వారి డబ్బులో అధిక భాగము మందులకు ఖర్చు అగుచున్నది. పంటలు పండకపోవుటకు, జీతము చిల్లు సంచిలో వేసినట్లుండుటకు కూడా కారణములగును. నీ కానుకతో దేవుని ఘనపరచినప్పుడు ఈ కార్యములను సాధించు సాతానును నీవు గద్దించగలవు!

"దేవుడు ఉత్సాహముగా ఇచ్చువారిని ప్రేమించును" (II కొరింథీ 9:7). మనము దేవునికి ఉత్సాహముగా ఇవ్వకపోవుటకు కారణము మనము దేవుని కంటె డబ్బును ఎక్కువగా ప్రేమించుటయే! ధనాపేక్ష సమస్త కీడులకు మూలము (I తిమోతి 6:10).

– యన్. జయపాల్

# బైబిలులో చెప్పబడిన పోలికలు

**(గత సంచిక తరువాయి....)**

✦ ప్రసవించు స్త్రీ వేదన వంటి వేదన (యెషయా 21:3)
✦ సింహము గర్జించునట్లు (యెషయా 21:8)
✦ బలాఢ్యుడొకని విసరివేయునట్లు (యెషయా 22:17)
✦ యొకడు చెండు వేసినట్టు (యెషయా 22:18)
✦ దిట్టమైన చోట మేకు కొట్టినట్టు (యెషయా 22:23)
✦ బుడ్ల వంటి (యెషయా 22:24)
✦ నైలునది ప్రవహించునట్లు (యెషయా 23:10)
✦ ఒలీవ చెట్టును దులుపునప్పుడు ద్రాక్ష ఫలముల కోత తీరిన తరువాత పరిగె పండ్లను ఏరుకొనునప్పుడును జరుగునట్లుగా (యెషయా 24:13)
✦ చెరపట్టబడినవారు గోతిలో చేర్చబడునట్లుగా (యెషయా 24:22)
✦ గోడకు తగిలిన గాలివాన వలె (యెషయా 25:3)
✦ ఎండిన దేశములో ఎండ వేడిమి అణగిపోవునట్లు (యెషయా 25:5)
✦ మేఘచ్ఛాయ వలన ఎండ అణచివేయబడునట్లు (యెషయా 25:5)
✦ పెంట కుప్పలో వరిగడ్డి త్రొక్కబడునట్లు (యెషయా 25:10)
✦ ఈతగాండ్రు ఈదుటకు తమ చేతులను చాపునట్లు (యెషయా 25:11)
✦ ప్రసూతి కాలము సమీపింపగా గర్భవతి వేదనపడి కలిగిన వేదనల చేత మొఱ్ఱపెట్టు నట్లు (యెషయా 26:17)
✦ గాలిని కన్నట్టు ఉంటిమి (యెషయా 26:18)
✦ యుద్ధము చేయువాని వలె నేను వాటిలోనికి వడిగా జొచ్చి (యెషయా 27:4)
✦ ఛిన్నాభిన్నములుగా చేయబడు సున్నపు రాళ్లవలె (యెషయా 27:9)
✦ అడవి వలె (యెషయా 27:10)
✦ వాడిపోవుచున్న పుష్పము వంటి (యెషయా 28:1)
✦ ప్రచండమైన వడగండ్లును ప్రచండమైన జలముల ప్రవాహమును ప్రచండమైన వరదయు కొట్టివేయునట్లు (యెషయా 28:2)
✦ వసంత కాలము రాకమునుపు పండిన మొదటి అంజూరపు పండు వలె (యెషయా 28:4)
✦ పెరాజీము అను కొండ మీద లేచినట్లు (యెషయా 28:21)
✦ గిబియోను లోయలో ఆయన రేగినట్లు (యెషయా 28:21)
✦ నేల నుండి యొకడు గుసగుసలాడునట్లుండును (యెషయా 29:4)

**(సశేషం)** **బైబిలు నుండి సేకరించినది – పాస్టర్. కిరణ్**

# ధైర్యము తెచ్చుకొనుడి!

**"వెంటనే యేసు – ధైర్యము తెచ్చుకొనుడి; నేనే, భయపడకుడని వారితో చెప్పగా..."** (మత్తయి 14:27)

ప్రతివానిని పట్టి పీడించుచున్నది 'భయం'! ఆదిలో ఆదాము చేసిన ఆజ్ఞాతిక్రమము వలన కలిగిన భయం (ఆదికాండము 3:10) నేటికినీ మానవులను పట్టి పీడిస్తూ ఉంది! రకరకాల భయాలకు లోనౌతున్న మానవుడు జీవితకాలమంతా మరణ భయమునకు దాసుడయ్యాడు. ప్రతి విధమైన భయము నుండి మనలను విడిపించి, విమోచించుటకే యేసుక్రీస్తు ఈ లోకములోనికి వచ్చియున్నాడు (హెబ్రీ 2:14-15). బైబిల్లో 365 సార్లు 'భయపడకుడి' అని అర్థమిచ్చే పదాలు ఉన్నాయి! అనగా సంవత్సరములోని ప్రతి రోజు కూడా 'భయపడకుడి' అని ప్రభువు మనకు సెలవిచ్చుచున్నాడు.

ప్రతి మానవుడు మూడు ముఖ్యమైన విషయాలకు భయపడిపోతున్నాడని మనోవిజ్ఞాన శాస్త్రవేత్తలు కనుగొన్నారు.

1. **నన్నెవరూ ప్రేమించరేమోననే భయం!**
   నన్ను అందరూ ప్రేమించాలనే ఆశ! **- Hunger for Love**
2. **నాకు భద్రత ఉండదేమోననే భయం!**
   భద్రత కలిగియుండాలి అనే కోరిక! **- Hunger for Security**
3. **తన ప్రాముఖ్యతను గుర్తించరేమోననే భయం!**
   ప్రాముఖ్యతను పొందాలనే వాంఛ! **- Hunger for Significance**

**మొదటిగా** ప్రతి మానవుడు తాను ప్రేమించబడాలని ఆశపడుతున్నాడు. అయితే తాను ఇతరులను ప్రేమించాలన్న విషయం విడిచిపెడుతున్నాడు. ప్రేమించకుండా ఎలా ప్రేమించబడతావ్? ప్రేమ ప్రేమను కంటుంది (Love begats Love) అన్నట్లు ప్రేమ అనేది ఇచ్చిపుచ్చుకొనేది! 'నా భార్య నన్ను ప్రేమించాలనే దానికంటె ముందు నా భార్యను నేను ప్రేమిస్తున్నానా?' అనేది పరీక్షించుకోవాలి! 'నా బిడ్డలు నన్ను ప్రేమించటం లేదే' అనుకొనే నీవు 'నా బిడ్డలను ప్రేమతో పెంచానా?' అని నీవు పరీక్షించుకోవాలి!

ఒకరన్నారు – "నిన్ను గురించి నీవు ఆలోచించుకో, నీ గురించి ఎవరూ ఆలోచించరు; ఇతరులను గురించి నీవు ఆలోచించు, ఇతరులు నిన్ను గురించి ఆలోచిస్తారు". గనుక ప్రేమించబడాలనే తృష్ణ తీరాలంటే నీవు ప్రేమించటం నేర్చుకోవాలి! అయితే స్వార్థముతో, స్వనీతితో, స్వలాభాపేక్షతో, శరీరేచ్ఛలతో ప్రేమించే ప్రేమ నిజమైనది కాదు!

మనుష్యుని ప్రేమ ఆకర్షణ ఉన్నంతవరకు, అక్కర తీరే వరకు, అనుకొన్నది జరిగే వరకు ఉంటుంది (II సమూయేలు 13:15). గనుక మనుష్యుల ప్రేమ కొరకు తాపత్రయపడేవారు మోసపోతారు. అయితే "ఆయనే మొదట మనలను ప్రేమించెను గనుక మనము ప్రేమించుచున్నాము" (I యోహాను 4:19) అని వాక్యము చెప్పినట్లు మనమాయనను ఎరుగకపోయినను; అవిధేయులమై ఎదురాడు ప్రజలుగాను (రోమా 10:21), లోబడనొల్లని ప్రజలుగాను (యెషయా 65:2) ఉన్నప్పుడు మనలను ప్రేమించెను. అవును, హేతువు లేకుండనే ఆయన మనలను ప్రేమించెను గనుక మనమాయనను ప్రేమించుచున్నాము.

"ఆయన మన నిమిత్తము తన ప్రాణము పెట్టెను గనుక దీనివలన ప్రేమ యెట్టిదని తెలిసికొనుచున్నాము. మనము కూడ సహోదరుల నిమిత్తము మన ప్రాణములను పెట్ట బద్ధులమై యున్నాము" (I యోహాను 3:16). నిస్వార్థమైన, నిష్కళంకమైన క్రీస్తు ప్రేమను పొంది; అట్టి ప్రేమతో మన మితరులను ప్రేమించినచో తప్పక మనము ప్రేమించబడుదుము. "శాశ్వతమైన ప్రేమతో నేను నిన్ను ప్రేమించు చున్నాను గనుక విడువక నీ యెడల కృప చూపుచున్నాను" (యిర్మీయా 31:3) అన్న ప్రభువు మనకున్నాడు గనుక ఎట్టి భయమునకు చోటివ్వకుందుము గాక!

**రెండవదిగా** ఈ లోకములో ప్రతి మానవుడు తాను క్షేమంగా ఉండాలని, భద్రత కలిగియుండాలని ఆశిస్తున్నాడు. బాగా చదువుకొంటే, మంచి ఉద్యోగం చేసి ఆస్తిపాస్తులు సంపాదించుకొంటే నేనెంతో క్షేమంగా ఉంటాను, నా భవిష్యత్‌లో నాకు భద్రత ఉంటుంది అని అనేకులు అనుకొంటున్నారు. జీవిత భీమా చేసుకొంటే, మంచి యిల్లు నిర్మించుకొంటే, బ్యాంక్‌లో ధనం దాచుకొంటే నా వృద్ధాప్యములో నాకు భద్రత ఉంటుంది అనుకొంటూ దాని కొరకే రాత్రింబగళ్లు ప్రయాసపడు తున్నారు.

అయితే ఈ లోక సంబంధమైన ఎన్ని భద్రతా ఏర్పాట్లు చేసుకొన్నా, ఎన్ని ఆస్తిపాస్తులు కూర్చుకొన్నా దేవుని కృప మనకు లేకపోతే మనకెటువంటి భద్రత లేదని గుర్తించాలి! మానవునికి వచ్చే అపాయములు ఎప్పుడు వస్తాయో, ఎలా వస్తాయో ఎవరికీ తెలియదు. దేవుడు కనికరించి, ఆయుష్షు నిస్తే తప్ప మానవుడు తన ప్రాణాన్ని భద్రపరచుకోలేడు గదా!

"నీ ప్రాణమును నీ సకల మార్గములును ఏ దేవుని వశమున ఉన్నవో ఆయనను నీవు ఘనపరచలేదు" (దానియేలు 5:23) అని; "ఒకడు సర్వలోకమును సంపాదించుకొని తన ప్రాణమును పోగొట్టుకొనుట వానికేమి ప్రయోజనము?" (మార్కు 8:36) అని బైబిలు చెప్పుచున్నది. గనుక మన ప్రాణాత్మలను కాపాడగలిగిన దేవునిపై ఆధారపడటం నేర్చుకోవాలి! 'నీ రాకపోకల యందు నిన్ను కాపాడువాడను నేనే' (కీర్తన 121:8); 'కంటిపాప వలె కాపాడువాడను నేనే' (జెకర్యా 2:8); 'నీ ప్రక్కను పదివేల మంది పడినను నీకు ఏ అపాయము రాదు' (కీర్తన 91:7) అన్న ప్రభువు వాగ్దానములను మనము నమ్మితే మన భద్రతను గురించి మనం భయపడ నవసరం లేదు. "తల్లి ఒడిలో కూర్చుండినది మొదలుకొని... ముదిమి వచ్చువరకు

నిన్ను ఎత్తికొనువాడను నేనే తలవెండ్రుకలు నెరయువరకు నిన్ను ఎత్తికొనువాడను నేనే" (యెషయా 46:3,4) అన్న వాగ్దానములు నమ్మితే భవిష్యత్‌ను గూర్చి భయపడ వలసిన అవసరత మనకు లేదు.

"నేను నమ్మినవాని ఎరుగుదును గనుక సిగ్గుపడను; నేను ఆయనకు అప్పగించినదానిని రాబోవుచున్న ఆ దినము వరకు ఆయన కాపాడగలడని రూఢిగా నమ్ముకొనుచున్నాను" (II తిమోతి 1:12) అన్న పౌలు వలె ప్రభువును నమ్ముదాం! 'తొట్రిల్లకుండా మనలను కాపాడువాడును, నిర్దోషులుగా మనలను నిలువబెట్టగల వాడైన' (యూదా :24-25) మన ప్రభువునందు విశ్వాసముంచుదాం! అప్పుడు మనము బ్రతికినను, చనిపోయినను క్రీస్తువారమై యుందుము (రోమా 14:8).

**మూడవదిగా** ప్రతి మనుష్యుడు తనలోని ప్రత్యేకతలను, తలాంతులను ఇతరులు గుర్తించాలని; తననొక ప్రత్యేకమైనవాడిగా ఎంచాలని ఇష్టపడతాడు. అట్టి మెప్పు కొరకు ఆశిస్తూ మనుష్యుల మన్ననల కొరకు, మనుష్యుల పొగడ్తల కొరకు ఆశిస్తూ మనుష్యుల వెంట తిరుగుదురు. అయితే మనం మనుష్యుల మెప్పులను కాక, దేవుని మెప్పును కోరువారిగా ఉండవలెను. గనుక మనుష్యుల ముందు మంచివారుగా ఉండుటకు తాపత్రయపడక, దేవుని యెదుట యథార్థముగా జీవించుటకు నేర్చుకోవాలి! ప్రతివానికి వానివాని క్రియ చొప్పున ఫలమిచ్చు దేవుడున్నాడు (II కొరింథీ 5:10; ప్రకటన 22:12). గనుక మన క్రియలు యథార్థమైనవిగాను, దేవునికి ఇష్టమైనవిగాను ఉండునట్లు చూచుకొనవలెను. ప్రతి విషయములోను మనుష్యులను సంతోషపెట్టువారిమిగా కాక, దేవుని సంతోష పెట్టునట్లు జీవించాలి! మనుష్యులిచ్చు ప్రతిఫలము కొరకు ప్రయాసపడక, ప్రభువిచ్చు మెప్పు కొరకు, ఆయనిచ్చు బహుమానముల కొరకు ఎదురుచూడాలి!

"కాగా నా ప్రియ సహోదరులారా, మీ ప్రయాసము ప్రభువునందు వ్యర్థము కాదని యెరిగి, స్థిరులును, కదలనివారును, ప్రభువు కార్యాభివృద్ధి యందు ఎప్పటికిని ఆసక్తులునై యుండుడి" (I కొరింథీ 15:58). ఈ లోకంలో కోట్ల ప్రజల ముందు కోటి విషయముల కొరకు మనం మెప్పు పొందినదాని కంటె "భళా, నమ్మకమైన మంచి దాసుడా" (మత్తయి 25:21,23) అని ప్రభువు మెచ్చే ఒక్క మాట చాలు! గనుక ప్రభువు మెప్పుకై ఎదురుచూద్దాం!

మనుష్యులందరూ నన్ను గుర్తించాలని, మనుష్యుల ముందు మనం మెప్పు పొందాలని అన్న ఆశలు వదిలి; నా ప్రభువు నన్ను దృష్టిస్తే చాలు, ఆయన దృష్టి నా మీద ఉంచి ఆలోచన చెబితే చాలు, ఆయన చేతుల్లో వాడబడే పాత్రగా ఉంటే చాలు, అదే గొప్ప భాగ్యం అని గుర్తిద్దాం! అప్పుడు మనలను ప్రాణము నిచ్చునంతగా ప్రేమించిన ప్రభువు; మనకు ఈ లోకములో భద్రత, ఈ లోకము విడిచినప్పుడు ఆయన రాజ్య వారసత్వము నిచ్చిన ప్రభువు; మనలో ఏ గొప్పతనము లేనప్పటికీ, మనలను గుర్తించి, తన మహిమార్థమై వాడుకొనుటకు ఆశపడిన ప్రభువు మనకున్నాడు అని నమ్మి; ఈ లోక చింతలను, భయములను విడిచి ధైర్యము తెచ్చుకొందాం!

**- యస్. జయపాల్**

# అర్థాలు తెలుసుకొందాం!

(గత సంచిక తరువాయి...)

| | | | |
|---|---|---|---|
| 1091. | నూను | = చేప, నిరంతరము | (నిర్గమ 33:11; యెహో 1:1) |
| 1092. | నెకో | = మొత్తినవాడు | (II దిన 35:20; 36:4) |
| 1093. | నెకోదా | = ప్రసిద్ధికెక్కినవాడు | (ఎజ్రా 2:48; నెహెమ్యా 7:58) |
| 1094. | నెజీయహు | = శుద్ధియైనవాడు, అధ్యక్షుడు | (ఎజ్రా 2:54; నెహెమ్యా 7:56) |
| 1095. | నెటోపా | = బొట్లు బొట్లుగా పడుట | (ఎజ్రా 2:22; నెహెమ్యా 7:26) |
| 1096. | నెతన్యా | = యెహోవా దానము | (II రాజులు 25:23; I దిన 25:2) |
| 1097. | నెతన్మెలకు | = రాజు దానము, మోలెకు ఇచ్చినది | (I రాజులు 23:11) |
| 1098. | నెతనేలు | = దేవుని దానము, దేవుడనుగ్రహించెను | (సంఖ్యా 1:8) |
| 1099. | నెతాయీము | = మొక్కలు | (I దిన 4:23) |
| 1100. | నెతీనీయులు | = ప్రతిష్ఠింపబడినవారు, అర్పింపబడినవారు | (I దిన 9:2) |
| 1101. | నెదబ్యా | = యెహోవా కార్యము సిద్ధించెను | (I దిన 3:18) |
| 1102. | నెపెగు | = చిగురు | (నిర్గమ 6:21; II సమూ 5:14-16) |
| 1103. | నెఫీలీయులు | = బలాత్కారులు | (సంఖ్యా 13:33) |
| 1104. | నెఫ్తోయ | = ఒక సందు | (యెహోషువ 15:9; 18:15) |
| 1105. | నెబల్లటు | = రహస్యమైన బుద్ధిహీనత | (నెహెమ్యా 11:34) |
| 1106. | నెబాతు | = చూపు | (I రాజులు 11:26; II రాజులు 3:3) |
| 1107. | నెబాయోతు | = ఉన్నత స్థలములు, వ్యవసాయము | (యెషయా 60:7) |
| 1108. | నెబుకద్నెజరు | = హద్దులు కాపాడు నెబో | (II రాజు 24:1; దాని 1:1) |
| 1109. | నెబూజరదాను | = నెబో సంతానమనుగ్రహించును | (II రాజులు 25:8) |
| 1110. | నెబూషజ్బాను | = నెబో! నన్ను రక్షించుము | (యిర్మీయా 39:13) |
| 1111. | నెబో | = తెలుపు, ప్రవచనము | (సంఖ్యా 32:3; యెషయా 46:1) |
| 1112. | నెమూయేలు | = దేవుడు నిద్రపుచ్చినవాడు | (సంఖ్యా 26:8; I దిన 4:24) |
| 1113. | నెయపొలి | = క్రొత్త పట్టణము | (అపొ. కార్య. 16:11) |
| 1114. | నెయర్యా | = యెహోవా సేవకుడు/ తొలగించువాడు | (I దిన 3:22) |
| 1115. | నెయీయేలు | = దేవుని కదలింపు. దేవుని నివాసము | (యెహో 19:27) |
| 1116. | నెర్గలు | = గొప్ప యోధుడు | (II రాజులు 17:30) |
| 1117. | నెసీబు | = దండు పాలెము | (యెహోషువ 15:42-47) |
| 1118. | నెహెమ్యా | = యెహోవా ఆదరించువాడు | (ఎజ్రా 2:2; నెహెమ్యా 1:1) |
| 1119. | నెహుష్టాను | = ఇత్తడి రేకు | (II రాజులు 18:4) |
| 1120. | నెహుష్తా | = ఇత్తడి రేకు | (II రాజులు 24:8) |

**(సశేషం)** – ఎడిటర్

# జారత్వమునకు చోటిచ్చిన అమ్నోను

**"హెబ్రోనులో దావీదునకు పుట్టిన కుమారులెవరనగా, అమ్నోను అను అతని జ్యేష్ఠ పుత్రుడు యెజ్రెయేలీయురాలగు అహీనోయము వలన పుట్టెను".**
(II సమూయేలు 3:2)

అమ్నోను దావీదు యొక్క జ్యేష్ఠకుమారుడు. అమ్నోను అనగా 'నమ్మదగిన వాడు' అని అర్థము! అమ్నోను జ్యేష్ఠుడుగా, రాజ్య వారసుడుగా, దేవునిచేత దీవించబడి నమ్మదగినవాడిగా ఉండాలనే 'అమ్నోను' అని పేరు పెట్టబడినది. నమ్మకస్థుల కొరకు దేవుడెప్పుడూ వెదకుచున్నాడు. తన ధననిధిని, తన శక్తిని ఇతరులకు అందించునట్లు దేవుడు ఎల్లప్పుడూ వెదకుచున్నాడు. నమ్మకస్థుడైన మోషేను దేవుడు కనుగొన్నప్పుడు అతని ద్వారా దేవుడు అద్భుతాలను జరిగించాడు. తన పరలోకపు శక్తిని భూలోకములోనికి దింపుటకు సాధనంగా వాడుకొన్నాడు; మోషే నా యిల్లంతటిలో నమ్మకస్థుడని సాక్ష్యమిచ్చాడు (సంఖ్యా 12:7).

ఆనాడు పేతురు, యోహానులను దేవుడు కనుగొన్నప్పుడు వారి ద్వారా అద్భుతాలను, స్వస్థతలను జరిగించాడు. ఈనాడనేకులు వెండి బంగారములు మా యొద్ద లేవు గాని మాకు కలిగినదే నీకిచ్చుచున్నాము అన్న పేతురు, యోహానుల వలె ఉండక; దేవుని డబ్బును స్వార్థానికి ఉపయోగించుకొంటూ, ఆయన యిచ్చిన అధికారాన్ని దుర్వినియోగపరుస్తున్నారు.

"మీకు అప్పగింపబడిన వారిపైన ప్రభువులైనట్టుండక మందకు మంచి మాదిరులుగా ఉండుడి" (I పేతురు 5:3) అని పేతురు హెచ్చరించుచున్నాడు. యథార్థవంతులను బలపరచుటకు యెహోవా కనుదృష్టి ఈ లోకమందంతట సంచారము చేయుచున్నది (I దిన 16:9).

అమ్నోను జ్యేష్ఠ కుమారుడుగా, దావీదు కుమారులకు అన్నగా, దేవుని జనాంగమైన ఇశ్రాయేలీయులను పరిపాలించవలసిన వారసునిగా ఆధిక్యతలు పొందినప్పటికి, అమ్నోను తన యౌవన కాలంలో తుచ్ఛమైన వాటిని ఆశించెను. తామారు అను సుందరవతియగు యువతిని చూచి, ఆమెను మోహించెను (II సమూయేలు 13:1).

తామారు దావీదు కుమారుడగు అబ్షాలోమునకు సహోదరి అనగా అమ్నోనుకు కూడా సహోదరియే! అయినను మోహమనే పాపముతో అంధుడైన అమ్నోను వరస వాయలను, మాన మర్యాదలను కూడా మరచి; బహు అధ్వాన్నమైన స్థితికి దిగజారి

ఏదో రీతిగా తామారును తన వశము చేసుకొనవలెనని కపటాలోచనలకు దిగెను. ఈనాడనేకమంది యౌవనస్థులు తుచ్ఛమైన శరీర ఇచ్ఛలను తీర్చుకొనుట కొరకు హీనమైన జంతుస్థితికి దిగజారుచున్నారు. దేవుడిచ్చిన సౌందర్యాన్ని, బలాన్ని పాడుచేసుకొంటున్నారు.

అయితే "మీరు పరిశుద్ధులగుటయే, అనగా మీరు జారత్వమునకు దూరముగా ఉండుటయే దేవుని చిత్తము. మీలో ప్రతివాడును, దేవుని ఎరుగని అన్యజనుల వలె కామాభిలాషయందు కాక, పరిశుద్ధతయందును, ఘనత యందును తన తన ఘటమును ఎట్లు కాపాడుకొనవలెనో అది యెరిగి యుండుటయే దేవుని చిత్తము" (I థెస్స 4:3-5) అని దేవుని వాక్యము హెచ్చరిస్తున్నది. దేహము జారత్వము నిమిత్తము కాదు గాని ప్రభువు నిమిత్తమేనని, జారత్వమునకు దూరముగా పారిపోవుడి; జారత్వము చేయువాడు తన సొంత శరీరమునకు హానికరముగా పాపము చేయుచున్నాడని దేవుని వాక్యము హెచ్చరించుచున్నది.

అయితే అమ్నోను అపవిత్రమైన తలంపులకు చోటిచ్చి, తన హృదయాన్ని పాడుచేసుకొన్నాడు. ఒక స్త్రీని మోహపు చూపుతో చూచు ప్రతివాడు తన హృదయములో వ్యభిచారము చేయుచున్నాడని ప్రభువు చెప్పెను గదా! (మత్తయి 5:27,28). కనుక పాపము నీ తలంపులలోనికి ప్రవేశించగానే పశ్చాత్తాపపడి, ఒప్పుకొని విడిచి పెట్టాలి! మన ప్రతి ఆలోచనను క్రీస్తుకు లోబడునట్లు చెరపట్టాలని బైబిలు బోధిస్తున్నది (II కొరింథీ 10:5).

పాత ఆదాము స్వభావము గలవారిని సాతాను అపవిత్రమైన తలంపులతో శోధించుట సహజమే! అయితే నీ తలంపులు నీ హృదయములో నిలిచియున్నచో నీవు పాడగుదువు గాని, వాటిని ఒప్పుకొనుట ద్వారా విడుదల పొందుదువు. కాకి మన తలల మీద ఎగిరి వెళ్ళకుండా ఆపలేము గాని; ఆ కాకి మన తలపై గూడు కట్టుకొని, గుడ్లు పెట్టి, పొదిగి పిల్లలను చేసే వరకు ఆపకపోతే అది అజ్ఞానము గదా! అలాగే సాతాను తలంపులు ఆలోచనలుగా మారి, అవి క్రియారూపంలో నెరవేరువరకు ఊరకుండటం ఎంత భయంకరం! అమ్నోను స్థితి అలాగే ఉన్నది. అతనికొచ్చిన దుష్టమైన తలంపులు విడుచుటకు బదులు దానిని నెరవేర్చుటకు కపటాలోచనలు చేయుచు తప్పైన పథకాలు వేస్తుండెను.

'దుష్టుల ఆలోచన చొప్పున నడువవద్దు, పాపుల మార్గమున నిలువవద్దు, అపహాసకులు కూర్చుండు చోటను కూర్చుండవద్దు' (కీర్తన 1:1) అని బైబిలు హెచ్చరిస్తుండగా, అమ్నోనుకు ఒక దుష్టుడు మిత్రుడుగా ఉండెను. యెహోనాదాబు అనునతడు బహు కపటము గలవాడు! బహు శ్రేష్ఠబుద్ధి గల దావీదు ఇంట పుట్టిన జ్యేష్ఠ కుమారుడైన అమ్నోను దుష్ట సాంగత్యము చేయుట ఎంత విచారం! "దుష్ట

సాంగత్యము మంచి నడవడిని చెరుపును" (I కొరింథీ 15:33) అని బైబిలు హెచ్చరిస్తున్నది.

ఈనాడనేకులు యౌవన కాలంలో ప్రవేశించగానే తల్లిదండ్రులపై తిరుగబడుచు, చెడ్డ స్నేహాలకు చోటిచ్చి, గూడు విడిచి తిరిగే పక్షిలా తిరుగుచున్నారు. "నీవు యౌవనేచ్ఛల నుండి పారిపొమ్ము, పవిత్ర హృదయులై ప్రభువునకు ప్రార్థన చేయువారితో కూడ నీతిని విశ్వాసమును ప్రేమను సమాధానమును వెంటాడుము" (II తిమోతి 2:22) అని పౌలు తిమోతిని హెచ్చరించుచున్నాడు.

అమ్నోను తామారు అను కన్యక నిమిత్తము చింతాక్రాంతుడై చిక్కిపోవుచుండెను. మనుష్యుడు తప్పైనవాటిని ఆశిస్తూ, అవి దొరకనందున; దొరికినను వాటియందు తృప్తి లేనందున దినదినము క్షీణించిపోవుచున్నాడు. దుష్టుడైన యెహోనాదాబు ఇచ్చిన సలహాను బట్టి అమ్నోను రోగియైనట్లు వేషము వేసి, మంచము మీద పండుకొనెను. తన కపటమైన పథకం ప్రకారం తామారు తన ఇంటికి వచ్చి, రోగిగా ఉన్న తనకు వేడి వేడి అప్పములు చేసి పెట్టునట్లు దావీదు అనుమతిని సంపాదించుకొనెను.

అమాయకముగా అన్నను పరామర్శించాలని వచ్చిన తామారును బలవంతము చేసి, నాతో శయనించుమని చెప్పగా; ఆమె – 'నా అన్నా, నన్ను అవమానపరచకుము; ఈలాగు చేయుట ఇశ్రాయేలీయులకు తగదు, ఇట్టి జార కార్యము నీవు చేయవద్దు. నా యవమానము నేనెక్కడ దాచుకొందును? నీవును ఇశ్రాయేలీయులలో దుర్మార్గుడవగుదువు; అయితే ఇందును గూర్చి రాజుతో మాటలాడుము; అతడు నన్ను నీకియ్యక పోడు' అని చెప్పినను అతడు ఆమె మాట వినక ఆమెను బలవంతము చేసి అవమానపరచి ఆమెతో శయనించెను" (II సమూయేలు 13:12-14). అమ్నోను ఎంత హీనస్థితికి దిగజారెనో చూడుడి!

ఈనాడనేకులు బాహ్యమైన సౌందర్యాన్ని చూసి, తుచ్ఛమైన ఇచ్ఛలకు చోటిస్తూ, దానికి ప్రేమ అనే బోర్డు తగిలిస్తున్నారు. అయితే ప్రేమ పవిత్రమైనది, ప్రేమ నిస్వార్థమైనది, ప్రేమ శాశ్వత కాలముండునది. కాని ఇచ్ఛ తుచ్ఛమైనది, తాత్కాలికమైనది, కామ సంబంధమైనది మాత్రమే! ఇక్కడ అమ్నోను తామారును మోహించెనే గాని, ప్రేమించలేదు. అనేకులు మోహాన్ని, కామాన్ని, ఇచ్ఛను ప్రేమగా భావించి మోసపోతున్నారు.

"అమ్నోను ఈలాగు చేసిన తరువాత ఆమె యెడల అత్యధికమైన ద్వేషము పుట్టి అదివరకు ఆమెను ప్రేమించినంతకంటె అతడు మరియెక్కువగా ఆమెను ద్వేషించి లేచిపొమ్మని ఆమెతో చెప్పగా, ఆమె–నన్ను బయటకు తోసివేయుట వలన నాకు నీవిప్పుడు చేసిన కీడు కంటె మరియెక్కువ కీడు చేయకుమని చెప్పినను

అతడు ఆమె మాట వినక తన పనివారిలో ఒకని పిలిచి – దీనిని నా యొద్ద నుండి వెళ్లగొట్టి తలుపు గడియ వేయుమని చెప్పెను" (II సమూయేలు 13:15–17).

పాపపు తలంపు వింతగాను, పాపపు క్రియ ఇంపుగాను ఉండును. అయితే చివరికది రోత పుట్టించును. అమ్నోను మనస్సాక్షి తాను చేయునది తప్పని గద్దించినను లెక్కచేయక, తన ఆశను నెరవేర్చుకొని, తన కోర్కెను తీర్చుకొనెనే గాని; చివరకు తనకది అసహ్యతను, విరక్తిని కలిగించెను. "నా ఆలోచన విననొల్లక పోయిరి. నా గద్దింపును వారు కేవలము తృణీకరించిరి కాబట్టి వారు తమ ప్రవర్తనకు తగిన ఫలముననుభవించెదరు. తమకు వెక్కసమగువరకు తమ ఆలోచనలను అనుసరించెదరు" (సామెతలు 1:30,31).

ఈనాడనేకులు ప్రేమించి పెళ్ళి చేసుకుంటాం అంటూ తల్లిదండ్రులను, పెద్దలను ఎదిరించి, పెళ్ళికి ముందే విచ్చలవిడిగా తిరుగుచున్నారు. చివరికి వివాహము చేసుకొన్నాక భయంకరంగా ఒకరినొకరు ద్వేషించుకొంటూ, గొడవలు పెట్టుకొని విడిపోతున్నారు.

ప్రియ యువతా! నీవిటువంటి స్థితిలో ఉంటే ఇప్పుడే పశ్చాత్తాపపడి నీ జీవితమును మార్చుకొనుము! అమ్నోను తామారును అవమానపరచి పాడుచేసి నందున, తామారు సహోదరుడైన అబ్షాలోము అమ్నోనుపై పగబట్టెను. కపట ఆలోచన చేసి తామారును పాడుచేసిన అమ్నోను, అబ్షాలోము కపట ఆలోచనతో పిలిచిన విందుకు హాజరై, ఆ విందులో హతము చేయబడెను. జ్యేష్ఠుడుగా రాజ్యాన్ని పరిపాలించవలసిన అమ్నోను యౌవన కాలంలోనే మరణించెను. "అధికముగా దుర్మార్గపు పనులు చేయకుము, బుద్ధిహీనముగా తిరుగవద్దు; నీ కాలమునకు ముందుగా నీవేల చనిపోదువు?" (ప్రసంగి 7:17) అని బైబిలు చెప్పుచున్నది.

ఈనాడు త్రాగుడు, వ్యభిచారము, బలాత్కారము ఎక్కడ ఉండునో అక్కడ పగలు, కక్షలు, హత్యలు ఉండుట చూస్తున్నాము! ఇట్టి భయంకరమైన లోకములో మన దేహము దేవుని ఆలయమని, అది పరిశుద్ధమని గుర్తించి; కామాభిలాష యందు కాక, పరిశుద్ధత యందు, ఘనత యందు మన శరీరాలను కాపాడుకొంటూ, మన దేహములతో దేవుని మహిమపరచాలి!

– యన్. జయపాల్


## 16 GB మెమొరీ కార్డ్స్ & పెన్ డ్రైవ్స్

★ సందేశాలు సంగీతాలు - యెరూషలేము (60 గంటలు)
★ కల్వరి సునాద గీతములు - కుటుంబమును కట్టు సత్యములు (60 గంటలు)
★ మీకు తెలుసా? - మన్నా మనకు (60 గంటలు)

ఒక్కొక్కదాని వెల రూ. 1,000/-. అయితే తగ్గింపు ధరగా రూ. 700/- లకే పొందగలరు!

మా చిరునామా : Dr. N. JAYAPAUL, 29, New Colony Road, Velachery, Chennai-600 042. మరిన్ని వివరములకు–(0) 89 39 39 39 39

ప్రకటనలు :

# కల్వరి ప్రచురణలు

**మీ ఆధ్యాత్మిక జీవితానికి సహాయపడే Dr.N. జయపాల్ గారి రచనలు**

**బైబిలు పఠనానికి**

| | | |
|---|---|---|
| 1. | బైబిల్లోని పుస్తకములలో క్రీస్తు | 100.00 |
| 2. | బైబిల్లోని పదాలకు అర్థాలు | 100.00 |
| 3. | కల్వరి సిరులు | 100.00 |
| 4. | ఫలించుటకు సహకారి | 100.00 |
| 5. | ప్రత్యక్షపు గుడారములో క్రీస్తు | 40.00 |
| 6. | పండుగలు అప్పుడు–ఇప్పుడు | 30.00 |

**కుటుంబీకులకు - యౌవనులకు**

| | | |
|---|---|---|
| 7. | జ్ఞానవంతురాలు–మూఢురాలు | 100.00 |
| 8. | కొనియాడబడిన స్త్రీలు | 100.00 |
| 9. | యౌవనుడా! నీ గమ్యమేది? | 100.00 |
| 10. | రాజుల చరిత్ర | 100.00 |
| 11. | కుటుంబాలను కట్టు సత్యాలు | 150.00 |

**ప్రసంగీకులకు - సేవకులకు**

| | | |
|---|---|---|
| 12. | అగ్ని సందేశములు | 100.00 |
| 13. | దేవుని వాక్య ధ్యానములు | 100.00 |
| 14. | ప్రసంగసాగరము | 100.00 |
| 15. | ఉజ్జీవ ప్రసంగములు | 100.00 |
| 16. | ప్రసంగ జ్వాలలు | 100.00 |
| 17. | ప్రకటన సందేశములు | 100.00 |
| 18. | కల్వరి యోధులు | 100.00 |
| 19. | సిలువ సాక్షులు | 80.00 |
| 20. | మేము దేవుని జతపనివారము | 50.00 |
| 21. | సిలువమూర్తి శిష్యులు | 40.00 |
| 22. | నా మట్టుకైతే బ్రతుకుట క్రీస్తే! | 100.00 |
| 23. | ప్రభువా! నీ అడుగుజాడలలో | 50.00 |
| 24. | ప్రభువా! నీ చిత్తములో సాగనిమ్ము | 30.00 |
| 25. | ప్రభువా! ఆత్మల భారమిమ్ము | 30.00 |
| 26. | కృపగల ఉపదేశములు | 100.00 |
| 27. | ప్రభువా! నన్ను వాడుకొనుము | 30.00 |

**సండేస్కూల్ టీచర్లకు**

| | | |
|---|---|---|
| 28. | కరుణ కథలు | 100.00 |
| 29. | సువార్త కథలు | 100.00 |
| 30. | క్రీస్తు ప్రేమ కథలు | 40.00 |

**ప్రార్థనా జీవితానికి**

| | | |
|---|---|---|
| 31. | ప్రభువా! ప్రార్థన నేర్పుము | 45.00 |
| 32. | ప్రియుడా! ప్రార్థించు | 45.00 |
| 33. | ఉపవాస ప్రార్థనా శక్తి రహస్యం | 45.00 |

**హృదయ శుద్ధికి**

| | | |
|---|---|---|
| 34. | హృదయ రహస్యములు | 80.00 |
| 35. | హృదయ పరిశోధన | 40.00 |
| 36. | ఏది నీ మార్గము? | 40.00 |
| 37. | నేను ఉన్నవాడను | 40.00 |
| 38. | గుంటనక్కలను పట్టుకొనుడి | 45.00 |
| 39. | హృదయ పరీక్ష | 30.00 |
| 40. | ప్రభువా! నన్ను పరిశోధించుము | 30.00 |
| 41. | ప్రభువా! విరిగిన హృదయమిమ్ము | 30.00 |

**ఆధ్యాత్మికాభివృద్ధికి**

| | | |
|---|---|---|
| 42. | మీకు తెలుసా? | 100.00 |
| 43. | గొప్ప పలుకులు | 100.00 |
| 44. | ఆత్మఫలమేమనగా | 40.00 |
| 45. | యేసులో సురక్షిత | 30.00 |
| 46. | సిలువ ప్రేమ | 40.00 |
| 47. | అంత్యదినములలో అపాయములు | 40.00 |
| 48. | నిజ క్రైస్తవులు | 40.00 |
| 49. | చిన్నవి నాలుగు కలవు | 40.00 |
| 50. | సమస్యల్లో ఉన్నారా? | 40.00 |
| 51. | ప్రభువా! నన్ను కనికరించుము | 30.00 |
| 52. | విత్తువాని ఉపమానము | 30.00 |

**మొత్తం ఈ 52 పుస్తకముల వెల రూ.3,470/-**
**అయితే ఈ 52 పుస్తకముల మొత్తం సెట్ కావలసినవారు**
**రూ. 3,000/- విరాళమును పంపి, పొందగలరు! (పోస్ట్ ఖర్చు ఉచితం!)**

**CALVARY, 29, New Colony Road, Velachery, Chennai - 600 042.**

# బుద్ధిమంతులు

**"కాబట్టి యీ నా మాటలు విని వాటి చొప్పున చేయు ప్రతివాడును బండమీద తన ఇల్లు కట్టుకొనిన బుద్ధిమంతుని పోలియుండును. వాన కురిసెను, వరదలు వచ్చెను, గాలి విసిరి ఆ యింటి మీద కొట్టెను గాని దాని పునాది బండమీద వేయబడెను గనుక అది పడలేదు".** (మత్తయి 7:24,25)

యేసుప్రభువు మాటలు విని, వాటికి లోబడి తన జీవితాన్ని కట్టుకొనేవాడు బుద్ధిమంతుడు. వాడు లోతుగా త్రవ్వి, పునాది వేసి, బండపై ఇల్లు కట్టుకొనిన బుద్ధిమంతుని వలె ఉండునని ప్రభువు చెప్పెను. ఒక వ్యక్తి జీవితం మారాలంటే, మారిన ఆ జీవితం స్థిరంగా ఉండాలంటే అతడు యేసయ్య మాటలు వినాలి! ఆ ప్రకారం తన జీవితాన్ని కట్టుకోవాలి!

**మొదటిగా** ఒకడు తిరిగి జన్మించని యెడల పరలోక రాజ్యం చూడలేడని ప్రభువు చెప్పెను (యోహాను 3:1-5). మీరు మార్పునొంది బిడ్డలవంటివారైతేనే గాని పరలోక రాజ్యములో ప్రవేశింపలేరని ప్రభువు చెప్పెను (మత్తయి 18:3). కాబట్టి ఒక వ్యక్తి మొదటిగా మారుమనస్సు పొందాలి! తన మనస్సు మార్చుకొని, తన పాపమును విడిచిపెట్టి; అనుదినము ప్రార్థనలో, వాక్యములో దేవుని చిత్తము చేస్తూ జీవించేవాడు బుద్ధిమంతుడు. అట్టివాడు ఎప్పటికప్పుడు తన హృదయాన్ని చక్కబెట్టుకొంటూ ప్రభువు రాకకై ఎదురుచూచును. ప్రియ పాఠకా! నీవు మారుమనస్సు పొందావా? దేవుని వాక్యమనే పునాదిపై నీ జీవితమును కట్టుకొనుచున్నావా?

**రెండవదిగా** జ్ఞానవంతురాలు లేక బుద్ధిమంతురాలు తన యిల్లు కట్టును అని సామెతలు 14:1లో చూడగలము! బుద్ధిమంతులు తమ కుటుంబాన్ని కట్టుకొంటారు. తాను భక్తి గలవాడనని చెప్పుకొంటూ తన కుటుంబాన్ని భక్తిలో నడిపించుకోలేనివాడు బుద్ధిహీనుడే! బుద్ధిమంతుడు తన భార్యను, బిడ్డలను భక్తిలో నడిపించుకుంటాడు. భయంకరమైన పాపము విస్తరించిన దినములలో కూడా నోవహు తనతో పాటు తన భార్యను, కుమారులను, కోడండ్రను దేవుని కొరకు సంపాదించాడు. బుద్ధి గలవాడు తన కుటుంబములో సమృద్ధి ఉండునట్లు సంరక్షించుకొంటాడు. "ఎవడైనను స్వకీయులను, విశేషముగా తన యింటివారిని, సంరక్షింపక పోయిన యెడల వాడు విశ్వాస త్యాగము చేసినవాడై అవిశ్వాసి కన్న చెడ్డవాడై యుండును" (I తిమోతి 5:8) అని బైబిలు చెబుతున్నది. ప్రియ పాఠకా! నీవు నీ యింటివారిని రక్షణలోనికి నడిపించుకొన్నావా? నీ కుటుంబము శాంతి సమాధానములు కలిగియున్నదా?

**మూడవదిగా,** తన స్థితిని గుర్తించువాడు, దేవుని మహిమను గ్రహించువాడు బుద్ధిమంతుడు. తప్పిపోయిన కుమారునికి బుద్ధి వచ్చినప్పుడు తన స్థితిని గ్రహించుకొని, 'నేనిక్కడ ఆకలితో చచ్చిపోతున్నాను' అన్నాడు. అయితే నా తండ్రి ఇంట ఆహారము సమృద్ధిగా ఉన్నది అని గ్రహించుకొన్నాడు (లూకా 15:11-17). తన దరిద్రతను, దేవుని సమృద్ధిని గుర్తించినవాడు బుద్ధిమంతుడు. ప్రియ పాఠకా! నీవు నీ స్థితిని గుర్తించి, ప్రభువు యొక్క ఉన్నతమైన స్థితిని గ్రహించి ఆయన కౌగిలిలోనికి చేరినావా?

**నాలుగవదిగా,** బుద్ధిమంతుడంటే లోకరీతిగా తెలివిగలవాడు, విద్యావంతుడని కాదు. ఈ లోకపు బుద్ధి అంతయు యుక్తి, కుయుక్తి, తంత్రమని చెప్పవచ్చు! అయితే దేవుడనుగ్రహించు జ్ఞానము పవిత్రమైనది, పరసంబంధమైనది! ఈ జ్ఞానమును తన్ను అడిగినవారందరికి ప్రభువు ఇచ్చును. ఈ బుద్ధి లోకసంబంధమైన జ్ఞానము కంటె పదియంతలు శ్రేష్టమైనది. ఈ జ్ఞానము మొదటిగా మనలను సరిజేసి, లోపము లేనివారిగా చేయును. ఈ జ్ఞానాన్ని పొందిన దానియేలు అతి శ్రేష్ఠమైన బుద్ధిగలవాడయ్యెను (దానియేలు 6:3). ఇది పై నుండి వచ్చు జ్ఞానము. ప్రియ పాఠకా! విద్యను, డిగ్రీలను సంపాదించుకొనుటకు ప్రయాసపడుచున్నావా? ప్రభువు పాదముల యొద్ద దైవజ్ఞానాన్ని సంపాదించుకో!

**అయిదవదిగా,** ఆత్మలను సంపాదించువాడు బుద్ధిమంతుడు. ఆస్తుల్ని సంపాదించుకొని కూర్చుకొనేవాడు బుద్ధిమంతుడని లోకస్థులందురు గాని, అట్టివారిని వెఱ్ఱివారని బైబిలు చెబుతున్నది. అయితే పరలోకములో ఆస్తిని సంపాదించుకొనేవారు ధన్యులు. "బుద్ధిమంతులైతే ఆకాశ మండలములోని జ్యోతులను పోలినవారై ప్రకాశించెదరు. నీతి మార్గము ననుసరించి నడుచుకొనునట్లు ఎవరు అనేకులను త్రిప్పుదురో వారు నక్షత్రము వలె నిరంతరమును ప్రకాశించెదరు" (దానియేలు 12:3) అని బైబిలు చెప్పుచున్నది. ఆత్మలను సంపాదించువారు బుద్ధిమంతులు. సిద్ధపడి ప్రభువు రాక కొరకు ఎదురుచూచువారు బుద్ధిమంతులు. మరి మీరు సిద్ధమా?

– యన్. జయపాల్

**కనుక్కోండి చూద్దాం!** *(అపొస్తలుల కార్యముల నుండి ప్రశ్నలు)* :

1. ఇస్కరియోతు యూదాకు బదులుగా ఎన్నుకొనబడిన వ్యక్తి ఎవరు?
2. మారుమనస్సు పొంది, బాప్తిస్మము పొందినప్పుడు ఏమి పొందుతాము?
3. ఏ నామములో మాత్రమే మనము రక్షణ పొందగలము?
4. భూలోకమును తలక్రిందు చేసిన వీరు ఇక్కడికి కూడ వచ్చియున్నారు అని ఎవరిని గూర్చి అనిరి?
5. యేసు చెప్పిన ఒక మాట నాలుగు సువార్తలలో లేదు గాని ఈ గ్రంథములో ఉన్నది. అది ఏమిటి?

**జవాబులు :** 1. మత్తీయ (1:26) 2. పరిశుద్ధాత్మ అను వరము (2:38) 3. యేసుక్రీస్తు (4:12) 4. పౌలు, సీలలను (17:6) 5. పుచ్చుకొనుట కంటె ఇచ్చుట ధన్యము (20:35)

# మేడమ్ గయోన్ (1648-1717)



మేడమ్ గయోన్ 1648 ఏప్రిల్ 13వ తేదీన ఫ్రాన్స్ దేశ మందలి మాంటర్ గ్రేట్స్ అను నగరంలో ఒక ధనిక కుటుంబ ములో జన్మించెను. ఆమె చిన్నప్పటి నుండి సుకుమారముగా పెంచబడెను. చిన్న వయస్సులోనే విద్యాభ్యాసము ప్రారంభించెను. 10వ యేటనే ఆమె బైబిల్ గ్రంథంను పఠిస్తూ, భక్తిగా జీవించ వలెనని ఆశపడెను. అయినను ఆమెకు రక్షణ అనుభవము లేనందున; ఆమె యౌవన కాలమునందు ప్రవేశించగానే యౌవనేచ్ఛలకు లోబడి, అసభ్యమైన పుస్తకములు చదువుచూ అంతరంగమును పాడుచేసుకొనెను.

అంతేగాక, ఆమె బాహ్య సౌందర్యాన్ని బట్టి గర్విస్తూ, గంటల తరబడి అద్దం ముందు గడిపెడిది. ఈలోగా ఆమె తండ్రి ఒక ధనవంతునికి ఆమెను యిచ్చి వివాహం చేసెను. అప్పటికి ఆమె వయస్సు 16 సంవత్సరాలు గాని, 'జాక్వెన్ గయోన్' అను ఆమె భర్త వయస్సు 38 సంవత్సరములు. అంతేగాక, ఆమె అత్త ఒక గయ్యాళి!

కాబట్టి తన భర్తకు ఎంత ధనం ఉన్నను, ఆమెకు సంతోషకరమైన కుటుంబ జీవితం దొరుకలేదు. ఆమెకు ఒక కుమారుడు కూడా కలిగెను గాని ఆమెకు ఎటువంటి శాంతి సమాధానాలు లేనందున ఆమె దేవుని వెదకుట ప్రారంభించెను. మరల చిన్నతనంలో చదివిన దేవుని వాక్యాన్ని చదువుతుండగా ఆమె మనో నేత్రములు తెరువబడి, విశ్వాసము ద్వారా క్రీస్తుని తన హృదయములోనికి చేర్చుకొనెను.

ఆమె గర్వానికి కారణమైన అందాన్ని మశూచికము ద్వారా దేవుడు తుడిచి వేసెను. అయినను ఆమె అంతకంతకు భక్తిలో ఎదుగుచు, తన హృదయాన్ని శుద్ధి చేసుకొనుచుండెను. వ్యాధిగ్రస్థుడైన తన భర్తకు పరిచర్య చేసి, చనిపోక ముందు ఆయనను కూడా రక్షణలోనికి నడిపించుకొనెను. ఆమె భర్త మరణించునప్పటికి ఆమె వయస్సు 28 సంవత్సరములే! ఆమె అంతకు ముందే తన ఐదుగురు సంతానములో ఇద్దరు పిల్లలను కోల్పోయెను. తర్వాత ఆమె అనాథగా ముగ్గురు బిడ్డలతో జీవించవలసి వచ్చినప్పటికీ, ప్రభువును విడిచిపెట్టలేదు.

మరల వివాహం చేసుకోమని కొందరు ప్రోత్సహించినను, ఆమె ఒప్పుకొనక 'నేను క్రీస్తుకు నా శేష జీవితమును సమర్పించుకొనుచున్నాను, ఇక ఆయనే నా సర్వస్వం' అని చెప్పి; ఆత్మల రక్షణార్థమై తన శేష జీవితమును జీవించెను. రక్షణాను

భవమును పొందిన మేడమ్ గయోన్ సువార్త ప్రకటించుచుండగా; కేథలిక్కు సంఘము వారు అభ్యంతరపరచి, అనేక హింసలు పెట్టిరి. 1686వ సంవత్సరములో దేవుని పరిచర్యలో భాగంగా తన అభిప్రాయాలను వెల్లడిపరచినందుకు పారిస్ పట్టణములో ఎనిమిది నెలలు జైలుశిక్ష అనుభవించెను. అయినను నేను రుచి చూచిన ప్రభువు ప్రేమను గురించి చెప్పకుండా ఉండలేనంటూ సువార్త సేవలో ముందుకు సాగెను.

"దేవుని కంటె గొప్పదేదియు లేదు, నా కంటె నీచమైనదేదియు మరొకటి కానరాదు. దేవుడు ధనవంతుడు, నేనొక దరిద్రురాలను; అయినను దేవుని దృష్టిలో నేనొక ధనవంతురాలినే! గనుక దేవుడు తప్ప నాకు ఏదియు అక్కరలేదు" అంటూ తన 69వ యేట అనగా 1717వ సంవత్సరము జూన్ 9వ తేదీ రాత్రి 11:30 గం॥లకు పరలోకమునకు వెళ్ళిపోయెను.

– యన్. జయపాల్


## మీరు 'కల్వరి ప్రేమధార' పత్రిక చదువుచున్నారా?

- ✦ మీ పత్రిక బకాయిలను సకాలములో చెల్లించుచున్నారా? లేనియెడల మీ పత్రిక బకాయిలను చెల్లించండి! మీ పత్రిక బకాయిలను చెల్లించుట కొరకు 89 39 39 39 39 నంబర్‌కు ఫోన్ చేసి తెలుసుకొనవచ్చు!
- ✦ మీ అడ్రస్‌లో మార్పు ఉన్నా, ఒకటి కంటె ఎక్కువ పత్రికలు వస్తున్నా; ఏ ఏ పేర్లతో వస్తున్నాయో దయచేసి వివరంగా ఒక ఉత్తరముపై వ్రాసి మాకు తెలియజేయండి!
- ✦ పత్రిక విషయము, రుసుము పంపిన విషయము ఇంకా ఇతర వివరముల కొరకు మీరు ఫోన్ చేసినప్పుడు దయచేసి ఆఫీసు సమయంలో (ఉదయం 10:00 గం॥ల నుండి సాయంత్రం 5:00 గం॥ల వరకు) ఆఫీస్ నంబర్ **89 39 39 39 39** కి మాత్రమే చేయండి!
- ✦ ఈ కల్వరి ప్రేమధార ద్వారా మీరు మేలు పొందుచున్నారా? కొనసాగింప గోరుచున్నారా? దయచేసి మీ పోస్టల్ చిరునామాను వివరముగా తెలియ జేయండి! **Text or Voice Message**ను ఈ **89 39 39 39 39** నంబర్‌కు **Whatsapp** చేయండి! లేక ఉత్తరము ద్వారా మా చిరునామాకు తెలియజేయండి!

– ఎడిటర్

**మా చిరునామా :**
**Dr. N. JAYAPAUL,**
**29, New Colony Road,**
**Velachery, Chennai - 600 042.**

**For Magazine Subscription**
**JAYAPAUL FOUNDATIONS**

మరిన్ని వివరములకు : (0) 89 39 39 39 39

# 'కల్వరి చర్చి', చెన్నై

1972వ సంవత్సరములో చెన్నై వీధులలో సువార్తను ప్రకటించగా, ఆత్మలు రక్షించబడ్డాయి! సందులలో, గొందులలో, ఇళ్ళల్లో జరిగిన పరిచర్య ఫలముగా 1980వ సంవత్సరములో చెన్నైలో ఒక ప్లాట్‌ఫాం చర్చి ఏర్పడినది! ఆ పరిచర్యను ప్రభువు అంచెలంచెలుగా దీవించగా; 1995లో ఒక ప్రార్థనా స్థలమును ప్రభువు యివ్వగా, కొబ్బరి ఆకులతో షెడ్ వేసుకొని, ఆరాధన జరుపుచుంటిమి!

2000 సంవత్సరములో అక్టోబరు 26వ తారీఖున దీపావళి రోజు ఒక తారాజువ్వ పడి ఆ మందిరము కాలి, బూడిదైనది! ఆ బూడిదెలో కూర్చొని ఏడ్చి, ప్రార్థించి; సంఘమంతా పూనుకొని, ఆలయము కట్ట ప్రారంభించి; 2001వ సంవత్సరము అక్టోబరు 26వ తారీఖుకి చెన్నైలో 'కల్వరి చర్చి' కట్టి ప్రతిష్ఠించితిమి!

గత ఇరవై రెండు సంవత్సరములుగా కల్వరి చర్చి, చెన్నైలో అందించబడుచున్న వర్తమానములు మీ గృహములలోనికి, ప్రపంచ వ్యాప్తముగా ఉన్న తెలుగువారికి టి.వి. ద్వారా, సోషల్ మీడియా ద్వారా అందించుటను బట్టి ప్రభువును స్తుతిస్తున్నాము!


**ఈ అక్టోబరు 29వ తారీఖున 'ప్రత్యేకమైన కృతజ్ఞతా ఆరాధన' జరుగును. అందరికీ ఆహ్వానము!**

**పూర్తి అడ్రస్ కొరకు ఈ క్రింద ఇవ్వబడిన QR కోడ్‌ను స్కాన్ చేయండి!**

**మా చిరునామా :**

**Dr. N. JAYAPAUL,**
**29, New Colony Road,**
**Velachery, Chennai - 600 042.**

**మరిన్ని వివరములకు**
**89 39 39 39 39 నంబర్‌కు**
**(ఉ॥ 10 గం॥ల నుండి రా॥ 10 గం॥ల మధ్య ఎప్పుడైనా) ఫోన్ చేయగలరు!**




**ఆరాధన సమయములు : ప్రతి ఆదివారము**
ఉదయం 8:00 గం॥ల నుండి 12:00 గం॥ల వరకు **మరియు**
మధ్యాహ్నం 12:00 గం॥ల నుండి సాయంత్రం 4:00 గం॥ల వరకు

# టి.వి. పరిచర్యలో పాలిభాగస్థులవ్వండి!

‘కల్వరి దర్శనం’ టి.వి. కార్యక్రమం ప్రతి రోజు స్టార్ మా మూవీస్‌లో ఉదయం 6:30 ని॥లకు; శుభవార్తలో రాత్రి 7:00 గం॥లకు, ఆరాధనలో రాత్రి 8:00 గం॥ లకు ప్రసారమగుచున్నవి. ఈ కార్యక్రమాలు కొనసాగునట్లు ఈ పరిచర్యల ద్వారా మేలు పొందుచున్న మీరు ప్రార్థించండి! మీ విరాళములు పంపుట ద్వారా ఈ పరిచర్యలో పాలిభాగస్థులవ్వండి!

వివిధ ఛానల్స్‌లో, వివిధ సమయాలలో హిందీ, తమిళం మరియు మలయాళం, బెంగాలీ, ఒరియా భాషలలో కూడా ‘కల్వరి దర్శనం’ టి.వి. కార్యక్రమాలు ప్రసారమగుచున్నవి!

ఇట్టి భారభరితమైన టి.వి. పరిచర్యలలో మీరు కూడా పాలిభాగస్థులగునట్లు రూ. 1,000/- లేక రూ. 10,000/- లేక ప్రభువు మిమ్మును ప్రేరేపించిన కొలది మీ విరాళములను, కానుకలను పంపి; దైవాశీస్సులు పొందండి!

**M.O. ద్వారా, D.D. ద్వారా, Cheque ద్వారా లేక ఇప్పుడు అందరికీ అందుబాటులోనికి వచ్చిన Online/ QR Code ద్వారా మీ విరాళములు పంపించవచ్చు!**

**ONLINE వివరములు :**

## State Bank of India

**Name: JAYAPAUL FOUNDATIONS**
**S.B. A/c No: 30699437837**
**I.F.S. Code No: SBIN0001444,**
**Branch: Kodambakkam, Chennai-24.**

## ICICI Bank

**Name: JAYAPAUL FOUNDATIONS**
**Current A/c No: 021205006901**
**I.F.S. Code No: ICIC0000212**
**Branch: Santhome, Chennai.**

## Union Bank of India

**Name: JAYAPAUL FOUNDATIONS**
**Current A/c No: 207211100000229**
**I.F.S. Code No: UBIN0820725**
**Branch: Kodambakkam, Chennai-24.**

**మీ విరాళములు పంపుటకు ఈ QR Codeను Scan చేయండి!**

మీరు ఆన్‌లైన్‌లో కల్వరి దర్శనం టి.వి. పరిచర్యకు రుసుము పంపునపుడు ఎంత విరాళము పంపించారో అన్న విషయము ఫోన్ ద్వారా లేక ఉత్తరము ద్వారా తెలియజేయండి! అప్పుడు మీకు జవాబు యివ్వడానికి సహకరించినవారౌతారు!

**T.V. పరిచర్యకు మీ విరాళములు M.O.లు, D.D.ల ద్వారా పంపుటకు మా చిరునామా :**

| | |
|---|---|
| **JAYAPAUL FOUNDATIONS,<br>29, NEW COLONY ROAD,<br>VELACHERY, CHENNAI- 42.** | **Cell : (0) 89 39 39 39 39<br>E-mail : Enquiry@jayapaul.com<br>Website : www.jayapaul.org** |

***Published and Edited by*** **: N. JAYAPAUL, 29, New Colony Road, Velachery, Chennai - 600 042.**


FOLLOW OUR SOCIAL MEDIA PAGES
SUBSCRIBE
LIKE
SHARE
DR JAYAPAUL
SUBSCRIBE FOR DAILY UPDATES
LIVE STREAMS
MANNA MANAKU
SPIRITUAL SONGS
HIGHLIGHTS
SHORT MESSAGES
SUBSCRIBE NOW
And Many More...
YouTube
facebook
అనుదిన ధ్యానం
1190 రోజుల నుండి
ప్రతి రోజు
ఉదయం 7:00
హెచ్చరిక
1156 రోజుల నుండి
ప్రతి రోజు
మధ్యాహ్నం 3:00
కల్వరి ప్రతిధ్వని
1293 రోజుల నుండి
ప్రతి రోజు
రాత్రి 09:00
మన్నా మనకు
1895 రోజుల నుండి
ప్రతి రోజు
అర్ధరాత్రి 12:00
నేటి వాగ్దానం
PROMISE
ప్రతి రోజు
ఉదయం 05:00
మన్నా
ప్రతి రోజు
ఉదయం 6:00
ఇదిగో మీకొక మాట
SHORT MESSAGE
ప్రతి రోజు
మధ్యాహ్నం 12:00
దిద్దుబాటు
ప్రతి రోజు
సాయంత్రం 6:00
YOUTUBE @DRJAYAPAUL
INSTAGRAM @DRJAYAPAUL
FACEBOOK @DRJAYAPAUL
TWITTER @DRJAYAPAUL
LISTEN TO THE WORD ON THE GO
SUBSCRIBE TO OUR PODCASTS- DR JAYAPAUL
APPLE PODCASTS
Listen on Google Podcasts
Spotify

తెలుగు, హిందీ, తమిళం, మలయాళం, ఒరియా
మరియు బెంగాలీ భాషలలో ప్రసారమవుచున్న

# కల్వరి దర్శనం

## కార్యక్రమములు



TV పరిచర్యకు
మీ వంతు సహకారం అందించండి

**మా మూవీస్**
ప్రతి రోజు ఉ:6:30
SINCE 2004

**శుభవార్త**
ప్రతి రోజు రా:7:00
SINCE 2008

**ఆరాధన**
ప్రతి రోజు రా:8:00
SINCE 2009

**శుభసందేశ్**
ప్రతి సోమ - శని రా:7:30
SINCE 2013

**జీ బంగ్లా**
ప్రతి శుక్రవారం ఉ: 6:30
SINCE 2017

**తమిళన్**
ప్రతి శని రా: 7:30; ఆది రా: 6:00
SINCE 2018

**నంబిక్కై**
సోమ-శుక్రవారం రా:7:00
SINCE 2009

**హార్వెస్ట్**
సోమవారం మ:3:30
SINCE 2017

**ప్రార్థన**
ప్రతి శనివారం - సా: 4:00
SINCE 2018

మరిన్ని ఇతర బాషలలో కల్వరి దర్శనం కార్యక్రమములు
అందించుటకు ప్రార్థించండి, మీ సహకారమును అందించండి.

**ICICI Bank**
A/C NO : 021205006901
IFSC : ICIC0000212
BRANCH: SANTHOME

**SBI**
A/C NO: 30699437837
IFSC: SBIN0001444
BRANCH: KODAMBAKKAM

**Union Bank of India**
A/C NO: 207211100000229
IFSC: UBIN0820725
BRANCH: KODAMBAKKAM

## SCAN QR CODE
TO SEND YOUR OFFERINGS

Google Pay PhonePe

FOR MORE DETAILS : PLEASE CALL (10am-10pm) **0 89 39 39 39 39**

JAYAPAUL FOUNDATIONS,
29, NEW COLONY ROAD, VELACHERY, CHENNAI-600042